


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

వైఎస్ఆర్ కడప

శుక్రవారం 23 మే 2025

పేజీలు - 11


తుది దశకు నిర్మాణ పనులు

# మహానాడుకు.. పసుపు కళ!

కడప బ్యూరో- మేజర్‌న్యూస్

మహానాడు ఏర్పాట్లు శరవేగంగా సాగుతున్నాయి. సభా వేదికలు సిద్ధమయ్యాయి. ప్రాంగణం పసుపు కళను సంతరించుకుంది. వందల మంది కార్మికులు రాత్రిబవళ్ళు పని చేస్తున్నారు. రాష్ట్ర నేతలు కడపకు క్యూకట్టారు. పర్యవేక్షిస్తూ మరింత వేగంగా పనులు పూర్తయ్యేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నారు. టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డితో కలిసి గురువారం మహానాడు ప్రాంగణాన్ని పరిశీలించారు. అదేవిధంగా నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డి కూడా పనులను పరిశీలించారు. ప్రాంగణ అభివృద్ధి పనులు, భద్రతా చర్యలు, వేదికల నిర్మాణం ప్రతి అంశంపై సమర్థంగా స్పందిస్తూ, ఆఖరి దశలో ఉన్న పనులు త్వరగా పూర్తి చేయాలని నేతలు ఆదేశించారు. సీఎం చంద్రబాబు విడిది, సభా వేదిక ఏర్పాట్ల పై కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి అడిగి తెలుసుకున్నారు. మరోవైపు నేతల భద్రతపై పోలీస్ యంత్రాంగం గట్టి చర్యలు చేపట్టింది. రాయలసీమ డీఐజీ డాక్టర్ కోయ ప్రవీణ్ జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్‌తో కలిసి సభావేదికను ప్రాంతాన్ని పరిశీలించి తగిన రక్షణా అంశాలపై చర్చించారు.

వార్త 2పేజీలో



కలెక్టర్‌తో చర్చిస్తున్న పొలిట్‌బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి



- ఎమ్మెల్యే పుత్తా చైతన్యతో కలిసి ప్రాంగణాన్ని సందర్శించిన టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా
- పొలిట్‌బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి, ఎంపీ వేమిరెడ్డి, బీద రవిచంద్రలు పనుల పరిశీలన
- వేగంగా విద్యుత్ లైన్ల ఏర్పాటు
- భద్రతపై ఎస్పీలతో రాయలసీమ డీఐజీ సమీక్ష
- సభా వేదిక నిర్మాణంపై సూచనలు చేసిన కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి
- కడపకు క్యూకట్టిన టీడీపీ రాష్ట్ర నేతలు
- అధిష్ఠానం అప్పగించిన బాధ్యతల్లో నిమగ్నం

## గండి క్షేత్రంలో ఘనంగా ముగిసిన హనుమజ్జయంతి ఉత్సవాలు



చక్రాయపేట, మేజర్ న్యూస్: రాయలసీమ జిల్లాల్లో ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న కడప జిల్లాలోని చక్రాయపేట మండలంలోని గండిక్షేత్రంలో రామబాణంతో వెలసిన శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో హనుమజ్జయంతి ఉత్సవాలు ఘనంగా ముగిశాయని ఆలయ అసిస్టెంట్ కమిషనర్ వెంకటసుబ్బయ్య తెలిపారు. ఆలయంలో మూలవర్లు శ్రీ వీరాంజనేయ స్వామికి ఆలయ ప్రధాన అర్చకులు కేసరి స్వామి,ఉప ప్రధాన అర్చకులు రాజా స్వాముల నేతృత్వంలో పంచామృతాభిషేకం, వడమాల పూజ, ఆకుపూజ, కుంకుమార్చన తదితర విశేష పూజలు నిర్వహించారు.అనంతరం కర్ణాటక నుంచి తెప్పించిన ప్రత్యేక గజమాలలతో అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారని తెలిపారు.స్వామి వారి దర్శనార్థం ఉదయం నుండే భక్తులు క్యూ లైన్లలో బారులు తీరారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.అనంతరం భక్తులకు దాతల సహకారంతో ..మిగతా 2పేజీలో

## ప్రభుత్వ నిబంధనల మేరకే రేషన్ పంపిణీ

.. వార్త 8పేజీలో

## పునరావాస కేంద్రంలో ఖాళీ స్థలాలపై కన్ను



- కలమల్ల గ్రామ పరిధిలోని పునరావస కేంద్రంలో ఆక్రమణలు గురవుతున్న ఖాళీ స్థలాలు
- పట్టించుకోని అధికారులు
- ఇదే ఏమిటని అక్కడ కాలనీలో స్థానికులు ప్రశ్నిస్తే వారిపై బెదిరింపులు

ఎర్రగుంట్ల రూరల్, మేజర్‌న్యూస్: ఎర్రగుంట్ల మండల పరిధిలోని కలమల్ల గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేయబడిన గండికోట జలాశయ పునరావస కేంద్రంలో ఖాళీ స్థలాలపై అక్రమార్కుల కన్ను పడింది ఖాళీ స్థలం కనిపిస్తే ఆ స్థలాన్ని తమది అంటూ ఆక్రమణ గురి చేసుకుని ఏకంగా ఎలాంటి అనుమతులు కబ్జాకు దిగుతున్నారు. ఇదేమిటని అక్కడ స్థానికులు ప్రశ్నిస్తే ఆక్రమణదారులు వారిని బెదిరిస్తున్నట్లు స్థానికులే వాపోతున్నారు. గురువారం ఈ సమస్యపై స్థానిక పోలీస్ స్టేషన్ కూడా పంచాయతీ వెళ్లినట్లు సమాచారం. గండికోట రిజర్వాయర్ నిర్మించేటప్పుడు కొండాపురం గ్రామ పరిధిలో ఉన్న పలు గ్రామాలు ..మిగతా 2పేజీలో

## సీఎం పర్యటనలో ప్రోటోకాల్ తప్పక పాటించాలి!

జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి



కడప ప్రతినిధి - మేజర్ న్యూస్

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా పర్యటనను ప్రోటోకాల్ నిబంధనల మేరకు పటిష్ఠ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. ఈ నెల 26, 27, 28, 29 తేదీల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా పర్యటనలో భాగంగా.. సికే.దిన్నె మండల పరిధిలోని పబ్బాపురం సమీపంలో బహిరంగ సభా స్థలం వద్ద, భద్రతా ఏర్పాట్లు, ప్రోటోకాల్ నిబంధనల అమలుపై.. గురువారం జేసీ అదితిసింగ్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సమావేశం నిర్వహించి పలు సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా పర్యటనలో భాగంగా విధులు కేటాయించిన అధికారులందరూ.. ప్రోటోకాల్ నిబంధనలను తూచా తప్పక పాటించాలన్నారు. ముఖ్యమంత్రి పాల్గొనే సభా ప్రాంగణం, పరిసరాలలో పారిశుద్ధ్య పనులు పక్కాగా వుండాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి ..మిగతా 2పేజీలో

# పునరావస కేంద్రంలో ఖాళీ స్థలాలపై కన్ను

(మొదటి పేజీ తరువాయి)

పునరావసం కింద పలుచోట్ల ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇల్లు నిర్మించే ఏర్పాటు చేశారు. అందులో భాగంగానే చౌటిపల్లి, బొమ్మేపల్లి గ్రామాల పునరావస కేంద్రం ఆర్టిపిపి సమీపంలో ఉన్న కలమల్ల గ్రామ ప్రజలు పునరాస కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఇందులో ఐదు సెంట్లు స్థలం ఇచ్చి నిర్మాణము నకు అప్పటి ప్రభుత్వం కొంత నగదును కూడా చెల్లించింది. ఈ పునరావస కేంద్రం దినదిన అభివృద్ధి జరుగుతూ వచ్చింది. ఇక్కడ సమీపంలో ఆర్టిపిపి పరిశ్రమ ఉండటంతో ఇక్కడి స్థలాలకు పెద్ద గిరాకీ వచ్చింది. దీంతో ఎక్కడ ఖాళీ స్థలం కనిపించిన అక్రమణదారులు వాటిపై కన్నేసి కబ్జా చేస్తున్నారు. అలానే ఈ పునరావాస కేంద్రంలో కూడా ఖాళీ స్థలాల పైన కన్ను పడింది. దీంతో ఇంటి పక్కలో ఖాళీ స్థలం కనిపిస్తే చాలు ఆ స్థలాన్ని తమది అంటూ ఏకంగా ఆక్రమణ గురిచేస్తున్నారు. దీనిపై ఇదేమిటిని అడిగిన వారిని బెదిరింపులు దిగుతున్నారు. ఇలానే ఇటీవల ఈ కాలనీలో ఈ ఆక్రమణలపై స్థానికుల మధ్య కొంత ఘర్షను చోటుచేసుకుంది. ఇది చినుకు చినుకు వానవి పోలీస్ స్టేషన్ వరకు వెళ్ళింది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పునరావాస కేంద్రంలో కబ్జా గురవుతున్న ఖాళీ స్థలాలను కాపాడవలసినదిగా స్థానికులు కోరుతున్నారు.

# గండి క్షేత్రంలో ఘనంగా ముగిసిన హనుమజ్జయంతి ఉత్సవాలు

(మొదటి పేజీ తరువాయి)



3000 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఉత్సవాలు 4 రోజుల పాటు తిరుమలకు చెందిన పాంచారాత్రాగమ పండితులు బీవీ రామానుజాచార్యులతో కలిసి వేద మంత్రోచ్చారణతో అత్యంత వైభవంగా నిర్వహించామని తెలిపారు.స్వామివారికి త్రికాల ఆరాధన, పంచసూక్త హెూమం, మన్యుసూక్త హెూమం,ఆంజనేయ స్వామి మూల మంత్ర హెూమం, సుదర్శన హెూమం, మహాపూర్ణాహుతి,సోమకుంభ ఉద్వాసన,సోమకుంభ ప్రోక్షణ, మహా స్వప్న తిరుమంజనం,గోష్టి, మహా మంగళహారతి తదితర విశేష పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాలకమండలి చైర్మన్ కావలి కృష్ణతేజ,మాజీ ఛైర్మన్ కల్లూరు వెంకట స్వామి, వేద పారాయణదార్ రామమోహన్ శర్మ, అర్చకులు రాధా గోపాలాచార్యులు, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# సీఎం పర్యటనలో ప్రోటోకాల్ తప్పక పాటించాలి!

(మొదటి పేజీ తరువాయి)



పాల్గొనే ప్రాంతాల్లో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా వుండాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మెడికల్ ఎమర్జెన్సీ, ఫైర్, విద్యుత్, పోలీసు, రెవెన్యూ శాఖలు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో కడప, బద్వేలు ఆర్డీవోలు జాన్ ఇర్విన్, చంద్రమోహన్, కేఎంసి కమీషనర్ మనోజ్ రెడ్డి, డిపివో రాజ్యలక్ష్మి, జెడ్పి సీఈవో ఓబులమ్మ, డిఎంహెచ్ఓ డా. నాగరాజు, ఫైర్ ఆఫీసర్ ధర్మా రావ్, విద్యుత్, ఆర్ అండ్ బి, పీఆర్ వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహానాడుకు.. పసుపుకళ!

(కడప బ్యూరో- మేజర్‌న్యూస్)

ఈనెల 27,28,29 తేదీలలో జరిగే తెలుగుదేశం పార్టీ మహానాడుకు ఏర్పాట్లు తుదిదశకు చేరుకున్నాయి. 135 ఎకరాల్లో ప్రతినిధుల సభ, వసతి, భోజనశాల, వీఐపీలకు, పార్టీ ప్రతినిధులకు, మీడియాకు వేరువేరుగా కౌంటర్లు, ఫోటో ఎగ్జిబిషన్, రక్తదాన శిభిరాలు ఏర్పాటు చేస్తున్నారు. వీటికోసం ప్రత్యేక షెడ్ల నిర్మాణం వేగంగా సాగుతోంది. 5లక్షల మంది వరకు బహిరంగ సభకు తరలి వచ్చే అవకాశం ఉండటంతో అందుకు తగ్గట్లు భారీ ఏర్పాట్లు జరుగుతున్నాయి. ప్రతినిధుల సభకోసం సిద్ధం చేసిన షెడ్ల నిర్మాణం పూర్తి కావడంతో మహానాడు ప్రాంగణం మొత్తం పసుపుమయంగా కొత్త కళను సంతరించుకుంది. మిగిలిన పనులను వేగంగా పూర్తి చేసేందుకు నిపుణులైన కార్మికులు తీవ్రంగా శ్రమిస్తున్నారు. మరోవైపు ప్రత్యేక లైన్ల నిర్మాణం సాగుతోంది. అంతర్గత రోడ్లు పూర్తయ్యాయి. అధిష్టానం నియమించిన పలు కమిటీల్లో సభ్యులైన నేతలు ఒకరొకరే కడపకు చేరుకుంటున్నారు. వారి విధుల్లో భాగస్వామ్యం అవుతున్నారు. గురువారం మహానాడు ఏర్పాట్లను రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ రావు కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డితో కలిసి పరిశీలించారు. ప్రధాన వేదిక, భోజనశాల, విద్యుధీకరణ పనులను నేరుగా పరిశీలించి పలు సూచనలు చేశారు. భారీకేడ్ల నిర్మాణం, ఫ్లడ్‌లైట్ల ఏర్పాట్లపై అడిగి తెలుసుకున్నారు. నిర్మాణ పనుల సంస్థ ప్రతినిధులతో చర్చించి స్పష్టమైన మార్గనిర్దేశం చేశారు. అదేవిధంగా పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాసరెడ్డితో కలిసి నెల్లూరు ఎంపీ వెమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ రామ్ గోపాల్ రెడ్డిలు కూడా పనులను పరిశీలించడం జరిగింది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మూడు రోజుల పర్యటన నేపథ్యంలో తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి సైతం వేదిక ప్రాంతాన్ని సందర్శించారు. జిల్లా అధ్యక్షుడు ఆర్.శ్రీనివాసరెడ్డితో పలు అంశాలపై చర్చించారు. అదేవిధంగా రాష్ట్ర మహానాడు కమిటీ సభ్యులు బీద రవిచంద్ర, పార్కింగ్ ఇంచార్జ్ సి. భూపేష్ సుబ్బరామి రెడ్డి, మల్లెల లింగారెడ్డి తదితరులు కూడా ప్రాంగణాన్ని పరిశీలించారు. ప్రధానంగా ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ఇప్పటికే వాహన పార్కింగ్ కోసం మూడు వేల ఎకరాలను ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్యరెడ్డి నేతృత్వంలో భూమి చదును చేసి సిద్ధం చేశారు. ప్రస్తుతం భారీకేడ్ల నిర్మాణం సాగుతోంది. మహానాడు ఘనంగా విజయవంతం చేసేందుకు టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా నరసింహారెడ్డి సారథ్యంలో కమలాపురం టీడీపీ శ్రేణులు స్వచ్ఛంధంగా పని చేస్తున్నారు. భూమి చదును పూర్తి చేసి నిపుణులైన కార్మికులకు అండగా నిలిచి వారికి



సహకరిస్తున్నారు. వేదిక నిర్మాణం, భారీ కేడ్ల ఏర్పాటు వంటి వాటిలో కమలాపురం నేతలు ఉత్సాహంగా పాల్గొంటున్నారు.

**ఎస్పీలతో రాయలసీమ డీఐజీ సమీక్ష..**

టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారాలోకేష్‌తో పాటు రాష్ట్ర మంత్రులు, పార్టీ కీలక నేతలు, వీఐపీలు మూడు రోజులు కడపలోనే బస చేయనున్నారు. అదేవిధంగా మన రాష్ట్రం నుంచే కాకుండా తెలంగాణ, కర్నాటక, తమిళనాడు, మహారాష్ట్ర, ఢిల్లీ, పుదుచ్చరీ వంటి ప్రాంతాలతో పాటు గల్ఫ్ నుంచి కూడా పెద్ద ఎత్తున ఎన్‌ఆర్ఐలు తరలిరానున్నారు. ఈ క్రమంలో వారి భద్రత పోలీస్ యంత్రాంగానికి సవాల్‌గా మారింది. దీనిపై రాష్ట్ర పోలీస్ అధికారులు ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నారు. రాష్ట్ర పోలీస్ యంత్రాంగంతో పాటు ప్రత్యేకంగా పారా మిలిటరీ దళాలను వినియోగించనున్నట్లు తెలుస్తోంది. దీనిపై హెూం శాఖ మంత్రి అనిత ఆశాఖ ఉన్నతాధికారులతో ఇటీవల చర్చించి వెళ్ళారు. సీఎం బాబు భద్రతపైనే ప్రత్యేకంగా ఫోకస్ పెట్టినట్లు తెలుస్తోంది. రాయలసీమ డీఐజీ డాక్టర్ కోయ ప్రవీణ్ మహానాడు ప్రాంగణాన్ని పరిశీలించారు. అక్కడే కడప ఎస్పీ ఈజీ అశోక్‌కుమార్, అన్నమయ్య ఎస్పీ విద్యాసాగర్ నాయుడు, నంద్యాల ఎస్పీ అధిరాజ్ సింగ్‌తో సమావేశం నిర్వహించారు. భద్రతా అంశాలపై చర్చించారు.

# మద్దిమడుగు బీట్‌లో ఎర్రచందనం పట్టివేత

**ఎర్రచందనం దుంగలు పట్టివేత- తమిళ కూలీ అరెస్ట్**

**కడప ప్రతినిధి - మేజర్ న్యూస్:** కడప ఫారెస్ట్ పరిధిలోని మద్దిమడుగు బీట్ లో చనుల బల్లి బావి సమీపంలో అక్రమ రవాణాకు సిద్ధంగా ఉన్న ఎర్రచందనం దుంగలను ఫారెస్ట్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. తమిళ కూలిని అదుపులోకి తీసుకున్నారు. గురువారం డిస్ట్రిక్ట్ ఫారెస్ట్ ఆఫీసర్ వినీత్ కుమార్ ఆదేశాల మేరకు, కడప ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ కె ప్రసాద్ నేతృత్వంలో, మామిళ్ళపల్లి డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ ఎస్ ఓబులేసు, మద్దిమడుగు సెక్షన్ ఆఫీసర్ ఎస్ షకీల్, మద్దిమడుగు ఈస్ట్ బీట్ ఎఫ్ బీ ఓ లు కిషోర్ కుమార్, చౌడయ్య, నందిని, శోభా రాణి, ప్రొటెక్షన్ వాచర్లు కలిసి ప్రత్యేక గాలింపు చర్యలు చేపట్టారు. ఈ సమయంలో చనుల బల్లి బావి ప్రాంతంలో తమిళ కూలీలు ఎర్రచందనం దుంగలను అక్ర మంగా తరలిస్తున్నారని సమాచారం రాగా, వెంటనే అక్కడికి చేరుకొని గా లించగా తమిళనాడు రాష్ట్రం ధర్మపురి జిల్లా కుదుంతంబినాదం కొత్తంపట్టి గ్రామానికి చెందిన రామన్ ఆండీని అదుపులోకి తీసుకున్నారు. మిగతా వ్యక్తులు పరారయ్యారు. ఆ ప్రాంతంలో 294 కిలోలు బరువు 10 ఎర్రచం దనం దుంగలు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఆపరేషన్



లో వనశాఖ అధికారులు సమర్థవంతంగా పాల్గొన్నారు. ఇన్సిడెంట్‌లో సంబంధం ఉన్న పరారీలో ఉన్న నిందితులు మరియు ఇతరులను గుర్తించి పట్టుకునే దిశగా మరింత దర్యాప్తు కొనసాగుతోంది.

# మహానాడు వద్ద భద్రతా ఏర్పాట్లు పరిశీలించిన ఐజీపీ(ఆపరేషన్స్) సి.హెచ్.శ్రీకాంత్

**కడప క్రైమ్ - మేజర్‌న్యూస్ :** ఈ నెల 27, 28, 29 తేదీలలో సి.కె దిన్నె పరిధిలోని పబ్బాపురంలో జరగనున్న మహానాడు నేపథ్యంలో ఐజీపీ (ఆపరేషన్స్) సి.హెచ్.శ్రీకాంత్, కర్నూలు రేంజ్ డీఐజీ డా. కోయ ప్రవీణ్ గురు వారం భద్రతా ఏర్పాట్లు పరిశీలించారు. పార్కింగ్ ప్రదేశాలు, ప్రధాన వేదిక, ఫుడ్ కోర్ట్ ల వద్ద చేపట్టాల్సిన బందోబస్తు ఏర్పాట్లపై కడప జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్, అన్నమయ్య జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు, నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా, అనంతపురం జిల్లా ఎస్పీ పి.జగదీశ్, గుంత కల్ రైల్వే ఎస్పీ రాహుల్ మీనా ఇతర పోలీస్ అధికారులకు ఐజీపీ(ఆపరేషన్స్) సి.హెచ్.శ్రీకాంత్ దిశా నిర్దేశం చేశారు. అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వ ర్తించాలని పోలీస్ అధికారులకు వారు సూచించారు. 'మహానాడు' కార్యక్రమాని కి పెద్ద ఎత్తున ప్రజలు రానున్న నేపథ్యంలో ట్రాఫిక్ కు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. అదనపు ఎస్పీ (అడ్మిన్)



కె.ప్రకాష్ బాబు గారు, జిల్లా, ఇతర జిల్లాలోని పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నడి రోడ్డులో నవ్యాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర వార్తకు స్పందన

### పారిశుద్ధ్య పనుల్లో బిజీ బిజీగా పంచాయతీ అధికారులు



**పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ :** గురువారం నాడు సూర్య దినపత్రికలో ప్రచురించిన "నడి వీధిలో నవ్యాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర" కథనానికి పంచాయతీ అధికారులు ఉన్నతాధికారుల ఆదేశంతో స్పందించి పారిశుద్ధ్య పనులను చక చక వేగంగా పరిష్కరించారు. ఇక హరిత రాయబారులకు ప్రతిరోజు వచ్చి ఇళ్లల్లో ఉన్న చెత్తను తప్పక తీసుకు పోవాలని అలా అయితేనే మీకు మీ జీతాలు వస్తాయని లేకుంటే మీపై చర్యలు తీసుకుంటామని పంచాయతీ కార్యదర్శి భాస్కర్ హెచ్చరించారు.

# ఘనంగా అభయాంజనేయ స్వామి జయంతి వేడుకలు

### ఆహ్లాదకరమైన వాతావరణంలో అన్నదానం

### శాశ్విత అన్నదాత బివిఎస్ఆర్ ట్రాన్స్పోర్ట్ అధినేత బివి సుబ్బారెడ్డి



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** పులివెందుల టు కదిరి మార్గాన కంకర మిషన్ వద్ద కొలువై ఉన్న శ్రీ అభయ ఆంజనేయస్వామి ఆలయంలో గురువారం హనుమాన్ జయంతి వేడుకలు ఆలయ వ్యవస్థాపకులు షరీఫ్ మరియు భక్తుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఉదయాస్తమాన స్వామి వారికి పంచామృత అభిషేకం సహస్రనామార్చన తదితర పూజా కార్యక్రమాల అనంతరం స్వామి వారి ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనం కల్పించారు. ఈ పూజ కార్యక్రమాలకు షరీఫ్ ప్రత్యేక ఆహ్వానం మేరకు పులివెందుల టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి సతీమణి శ్రీలత రెడ్డి, మరియు ప్రతి సంవత్సరం అన్నదాతగా నిలిచిన బివిఎస్ ఆర్ ట్రాన్స్పోర్ట్ అధినేత సుబ్బారెడ్డిలు హాజరయ్యి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీస్సులు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ వ్యవస్థాపకులు మాట్లాడుతూ శ్రీ అభయ ఆంజనేయ స్వామి ఆలయంలో భక్తుల సహకారాలతో వార్షికోత్సవం హనుమత్ జయంతి వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించడం జరుగుతుందని, వాటిలో భాగంగా ప్రతి ఏటా శాశ్వత అన్నదాతగా బి వి ఎస్ ఆర్ ట్రాన్స్పోర్ట్ అధినేత బివి సుబ్బారెడ్డి స్వామివారి ప్రతి కార్యక్రమాలకు అన్నదాతగా నిర్వహించడం జరుగుతుందన్నారు. బివి సుబ్బారెడ్డి చేతుల మీదుగా ఉత్సవ మూర్తిని ఆలయ ప్రాంగణంలో ఊరేగింపు కార్యక్రమాలు నిర్వహించారు. రానున్న కాలంలో భక్తుల సహాయ సహకారాలతో ఆలయ ప్రాంగణ అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామన్నారు. అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు పెద్ద సంఖ్యలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి సేవా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బాధితుడిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**ఎర్రగుంట్ల రూరల్, మేజర్‌న్యూస్:** ఎర్రగుంట్ల మండలం పెద్దనపాడు గ్రామానికి చెందిన విష్ణు మోహన్‌రెడ్డి మోకాలు ఆపరేషన్ చేయించుకుని ఇంటికి వచ్చిన సందర్భంగా గురువారం బాధితుడు ఇంటికి జమ్మలమడుగు మాజీ శాసనసభ్యులు డాక్టర్ మూలే సుధీర్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా చూసుకోవాలని వైద్యులు చెప్పిన సూచనలు సలహాలు పాటించాలని వారికి సూచించారు. వైఎస్ఆర్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటామని ఆయన భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో పరిపాలన గాడి తప్పిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎర్రగుంట్ల మండల జడ్పిటిసి సభ్యులు తమ్మిశెట్టి బాలయ్యతో పాటు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# వైఎస్ షర్మిలా రెడ్డి అరెస్టు దుర్మార్గపు చర్య

### పిసిసి డెలిగేట్ శ్రీనివాస్ రెడ్డి



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** ఏపీ పిసిసి అధ్యక్షురాలు షర్మిలారెడ్డిని అరెస్టు చేయడం దుర్మార్గపు చర్య అని పిసిసి డెలిగేట్ శ్రీనివాసరెడ్డి ధ్వజమెత్తారు. విశాఖలో కార్మికులకు మద్దతుగా షర్మిల రెడ్డి చేపట్టిన చేపట్టిన దీక్షను పోలీసులు భగ్నం చేయడానికి ఆయన ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో నిరసన చేసే హక్కు భారత రాజ్యాంగం కల్పించిందన్నారు. ఆ హక్కును కాలరాయడం అప్రజాస్వామిక చర్య అన్నారు. కార్మికులకు అన్యాయం జరిగితే కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకోదన్నారు. ఈ క్రమంలో విశాఖలో కార్మికులకు జరిగిన అన్యాయాన్ని నిరసిస్తూ దీక్ష చేపట్టడం తప్పా అని ప్రశ్నించారు. షర్మిల రెడ్డి చేపట్టిన ఉక్కు దీక్షను భగ్నం చేయడం సహేతుకం కాదన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ వద్ద రాత్రి తొమ్మిది గంటల సమయంలో పోలీసులు ఒక్కసారిగా దీక్ష శిబిరం చుట్టు ముట్టి. తీవ్రవాదులకంటే ఘోరంగా ఆమెను అరెస్టు చేసి గాజువాక పోలీస్ స్టేషన్ తరలించడం అప్రజాస్వామికమని వెల్లడించారు. శాంతియుతంగా విశాఖ స్టీల్ ప్లాంట్ ఉద్యోగుల, కార్మికుల సమస్యల మీద ఆమరణ నిరాహార దీక్ష చేపడితే! ప్రభుత్వం పోలీసులు చేత దీక్షను భగ్నం చేసి షర్మిల రెడ్డిని అరెస్ట్ చేయడం ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమన్నారు. విశాఖ ఉద్యోగులు, కార్మికులకు మద్దతుగా చేపట్టిన షర్మిలా రెడ్డికి రాజకీయాలకతీతంగా ప్రజలందరూ సంఘీభావం తెలపాల్సిన అవసరం ఉందన్నారు. కూటమి నియంత పాలనకు అడ్డుకట్ట వేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఇప్పటికైనా షర్మిలా రెడ్డిపై బనాయించిన అక్రమ కేసు ఎత్తివేయాలని, అందుకు బేషరుతుగా క్షమాపణ చెప్పాలని శ్రీనివాసరెడ్డి డిమాండ్ చేశారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే కూటమి ప్రభుత్వానికి గుణపాఠం చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని హెచ్చరించారు.

# ప్రభుత్వ గ్రంథాలయాలు విజ్ఞానాకి సోపానాలు




**ఎర్రగుంట్ల రూరల్, మేజర్‌న్యూస్:** స్థానిక శాఖ గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరంలో ఈరోజు జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో వినోదం విజ్ఞానం వికాసం పేరుతో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బాలబాయన్న మాట్లాడుతూ ఇటువంటి సమ్మర్ క్యాంపులు నిర్వహించడం వల్ల వినోదం విజ్ఞానంతో పాటు మనోవికాసం కూడా పెంపొందుతాయన్నారు పిల్లల బుద్ధిని వికజింపజేసే ఒక సృజనాత్మక కార్యక్రమం అన్నారు. సైన్స్ పరికరాల తోటి అనేక ప్రయోగాలు చేసి పిల్లలతో చేయించారు దాని వెనుక ఉన్న సైన్స్ సూత్రాలను విపులంగా తెలియజేశారు .మ్యాజిక్కులని అటువంటి మ్యాజికులు చేసి అందులోని లాజిక్కు పిల్లలకు వివరించారు. ప్రజలలో విజ్ఞానాన్ని నింపాలనే లక్ష్యంతో జనవిజ్ఞాన వేదిక పనిచేస్తుందన్నారు. గ్రంథాలయ రికార్డ్ అసిస్టెంట్ ఉమా దేవి మాట్లాడుతూ ఈ వేసవిజ్ఞాన శిబిరాలు పిల్లల్లోని కళా ప్రతిభను వెలిగిచేయడానికి ఉపయోగపడతాయన్నారు ఇటువంటి కార్యక్రమాలను విద్యార్థులు సద్విని చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక మండల నాయకులు కె.వి సుబ్బయ్య ఆర్ రాంప్రసాద్ రెడ్డి ఎం. చంద్రశేఖర్ రెడ్డిలు గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.

# యువ రచయితలకు దీపదారి "కేతు"



**మైదుకూరు, మేజర్‌న్యూస్ :** ఆధునిక సాహితీ లోకంలో యువ రచయితలకు ఆచార్య కేతు విశ్వనాథరెడ్డి దీపదారని ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం పూర్వ సభ్యులు డాక్టర్ తవ్వా వెంకటయ్య అన్నారు.గురువారం మైదుకూరులోని స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణంలో కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత, సాహిత్య విమర్శకులు, అభ్యుదయ రచయితల సంఘం (అరసం), రాష్ట్ర పూర్వ అధ్యక్షులు ఆచార్య కేతు విశ్వనాథరెడ్డి వర్ధంతి సభను రచయిత, చరిత్రకారుడు బొమ్మిశెట్టి రమేష్ అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ తవ్వా మాట్లాడుతూ రచయితను దృష్టిలో ఉంచుకొని సాహిత్య విమర్శ చేయ కూడదని కేతు తనకు చెప్పేవారని గుర్తు చేశారు. రాయలసీమ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతిని కేతు తన రచనల ద్వారా కృషి చేశారని వివరించారు. సభాధ్యక్షుడు బొమ్మిశెట్టి రమేష్ మాట్లాడుతూ జీవితం అనేది సామాజిక బాధ్యత కూడి, చేపట్టిన పనిని చిత్తశుద్ధితో చేసి, వచ్చిన అవకాశాన్ని అందిపుచ్చుకొని రుజుమార్గంలో వాడుకొని తెలుగు భాషాభివృద్ధికి కేతు తన జీవితాన్ని ధారపోసారని వెల్లడించారు. కేతు కథలలో పీర్ల సావిడి అత్యంత ప్రాచుర్యం పొంది హిందీ, బెంగాలీ, మలయాళం, మరాఠీ, కన్నడ, ఇంగ్లీషు, రష్యన్ భాషలలో అనువాదం పొందిన తెలుగు కథ కేతుదని చెప్పారు. రాటా అధ్యక్షుడు కొండపల్లి శేషగిరి మాట్లాడుతూ కేతు ఎంత ఎదిగినా ఎంతో ఒదిగి ఉండే నిశ్శబ్ద విప్లమని తెలిపారు.. విశ్రాంత ఉపాధ్యాయులు పొలిమేర ఓబన్న మాట్లాడుతూ కేతు బంధువు బ్రహ్మానందరెడ్డి తనకు కేతు గురించి ఎన్నో విషయాలు చెప్పేవారన్నారు.ఈ కార్యక్రమంలో కవి, రచయిత తోట రామ్మోహన్, సబ్ ఎడిటర్ గోసల వీర రాఘవరెడ్డి, తెలుగు ఉపాధ్యాయులు డి.వెంకట రమణారెడ్డి, చిత్రకారుడు కైపు బాలరాజు (బాలు), భాస్కర్ ,సురేష్ తదితరులు పాల్గొన్నారు

# పది పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి

కడప ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్ : పదవ తరగతి అడ్వాన్సుడ్ సప్లమేనటరీ పరీక్షలు మే -2025కు సంబంధించి ఈరోజు అనగా 22-05-2025 కడప జిల్లాలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్షల నిర్వహణ ఏకధ్బందీగా జరిగింది. గణితము పరీక్షకు గాను జిల్లాలో 28 సెంటర్స్‌లలో ప్రైవేట్ అబ్యార్ధులకు 3326 మందికి గాను 2954 మంది హాజరయ్యారు. అందులో 372 మంది గైర్హాజరయ్యారు. జిల్లాలో 4 మంది ఫ్లయింగ్ స్వాడ్ బృందాలు 10 సెంటర్లను కడప నందు జిల్లా విద్యాశాఖాధికారి యస్. షంషుద్దీన్ 0 సెంటర్స్ మొత్తం 10 పరీక్షా కేంద్రాలను పరిశీలించారు. జిల్లా నందు ప్రశాంత వారతవరణంలో పరీక్షలు జరిగాయని జిల్లా విద్యాశాఖాధికారి యస్. షంషుద్దీన్ తెలిపారు.

## దేశభద్రతలో సైనికుల సేవలు వెలకట్టలేనివి

తిరంగా బైక్ ర్యాలీకి భారీగా తరలివచ్చి సంఘీభావం
బిజెపి నాయకులు ఆరవేటి హరికృష్ణ, అమ్మిరెడ్డి రాజ గోపాల్ రెడ్డి



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** దేశానికి సేవలందిస్తున్న భారత సైనికుల గొప్పతనాన్ని గౌరవిస్తూ దేశ భద్రత కోసం తన ప్రాణాలను అర్పించే జవాన్లకు బైక్ ర్యాలీలో సంఘీభావంగా గురువారం దువ్వూరు పట్టణంలో ఆపరేషన్ సింధు విజయోత్సవాన్ని పురస్కరించుకొని బిజెపి నాయకులు ఆరవేటి హరికృష్ణ, అమ్మి రెడ్డి రాజగోపాల్ రెడ్డి, ప్రజల ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీకి సంఘీభావం ప్రక టించారు. మండల కేంద్రమైన దువ్వూరు బైపాస్ రోడ్డులోని ఆంజనేయ స్వా మి గుడి నుంచి బైక్ ర్యాలీ పెద్ద ఎత్తున యువకులు పాల్గొని ర్యాలీ ఇది విజయవం తం చేశారని బిజెపి నాయకులు తెలిపారు.. "ఆపరేషన్ సిందూర్" విజయ వంతమైన సందర్భంగా త్రివిధ దళాలకు మద్దతుగా దువ్వూరు పట్టణంలోని బస్టాండ్, కామనూరు రోడ్డు వరకు, సెంటర్ నుంచి పుల్లారెడ్డిపేట వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. వివిధ రాజకీయ పార్టీ నాయకులు,ప్రజలు కలిసి తిరంగా యాత్ర (ర్యాలీ) త్రివర్ణ పతాకాన్ని, మోటార్ సైకిల్ కు కట్టుకొని, కొందరు చేత పట్టుకొని ఆపరేషన్ సిందూర్ విజయం నేపథ్యంలో, పాకిస్తాన్ ఉగ్రవాదాన్ని ఊచకోత కోసిన భారత త్రివిధ దళాలకు అభినందనలు తెలుపుతూ, వారి పోరా ట పటిమకు, సేవలకు సంఘీభావంగా తిరంగా యాత్ర(బైకు ర్యాలీ)లో పాల్గొన్నా రు. ఈ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని ప్రధాన మార్గాల ద్వారా జై జవా న్, వందేమాతరం, త్రివర్ణ పతాకాలు చేతబట్టి, దేశభక్తి గీతాలు ఆలపించడం తోపాటు దేశ రక్షణ పై అవగాహన పెంచే నినాదాలతో ప్రజలు స్ఫూర్తిని నింపా రు. బైక్ ర్యాలీ సందర్భంగా దువ్వూరు ఎస్ ఐ వినోద్ కుమార్ ఆధ్వర్యంలో ఎ లాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టిబందోబస్తు నిర్వహించారు.

## యర్రగుంట్ల శోభాయాత్రకు విశేష స్పందన

ఊరూరా జై శ్రీరాం అంటూ కదం తొక్కిన హిందువులు
యర్రగుంట్ల రామాలయం నుంచి శోభాయాత్ర ప్రారంభం



**ఎర్రగుంట్ల రూరల్, మేజర్‌న్యూస్:** ఎర్రగుంట్ల విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం నిర్వహించిన శోభాయాత్రకు విశేష స్పం దన లభించింది. ఈ యాత్ర పట్టణంలోని నడివూరులో ఉన్న శ్రీ రామాలయం వద్ద నుంచి ప్రారంభించారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ సభ్యులు మాట్లాడుతు హనుమాన్ జయంతి పురస్కరించుకొని బజరంగదళ్, విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఈ శోభాయాత్రను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ శోభా యాత్రకు హిందూ ఐక్యతకు ప్రతిరూపముగా మారాలని వారు ఆకాంక్షించారు. ప్రతి ఇంటి నుంచి ఒక కార్యకర్త కాషాయం ధరించి జెండా పట్టుకుని జైశ్రీరామ్ జై హనుమాన్ అంటూ కదం తొక్కినారని చెప్పారు. ఈ శోభాయాత్ర నాలుగు రోడ్ల కూడలి నుంచి నాలుగు దిక్కులలో సాగుతుందన్నారు. హిందూ శక్తిని చాటి చెప్పే విధంగా ప్రతి హిందువుగా ఒక శక్తి రూపంలో కాషాయం జెండా తో ఈ యాత్రలో పాల్గొనాలని వారు కోరారు. హిందూ అనే వ్యక్తి బజరంగ్ దళ్ అనే భరోసా విధంగా భావించాలని వారు కోరారు. ప్రపంచవ్యాప్తంగా హిందూ సమాజాన్ని సంరక్షించాలని దృఢ సంకల్పంతో ఆవిర్భవించిన సంస్థ బజరంగదళ్ అని వారు కొనియాడారు. రాముడికి ఆంజనేయుడు ఎంతటి వీర విధేయుడో హిందూ కార్యకర్త కూడా బజరంగదలకు వీర విధేయుడుగా భావించి ఈ శోభాయాత్రను విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ సభ్యులు పాల్గొన్నారు.



## అంగరంగ వైభవముగా హనుమాన్ జయంతి ఉత్సవాలు

స్వామివారిని దర్శించుకున్న పుర ప్రముఖులు – ఘనంగా రెండు రోజులు ఉత్సవాలు..
ఆలయ ధర్మకర్త వల్లం కొండు వెంకటరమణ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు – ప్రజలను ఆకట్టుకున్నవిచిత్ర వేషధరణలు







**బద్వేల్, మేజర్‌న్యూస్ :** హనుమాన్ జయంతి సందర్భంగా సిద్ధవటం రోడ్‌లో వెలిసిన మహాలక్ష్మి గోదాదేవి వెంకటేశ్వర స్వామి దేవ స్థానంలో వెలిసి ఉన్న అభయఆంజనేయ స్వామి దేవస్థానంలో ఆలయ ధర్మ కర్త వల్లంకొండు వెంకటరమణ ఆధ్వర్యంలో రెండు రోజులపాటు అంగరంగ వైభవంగా ఉత్సవాలు నిర్వహించారు. ఆలయ నిర్వాహకుడు రమణ దంపతులు జయంతి సందర్భంగా సూర్యోదయ పూర్వము స్వామివారికి మహా సంప్రోక్షణ గణపతి పూజ శ్రీ ఆంజనేయ స్వామి వారికి పంచామృతాభిషేకం నాగవల్లిక ఆకు పూజ సింధూర పూజ ఆలయ ప్రాకారోత్సవం మొదలైన పూజా కార్యక్రమాలు జరుగబడ్డాయి పూజా కార్యక్రమాలలో పట్టణంలోని చుట్టుపక్కల ప్రజలు భక్తులు పాల్గొని స్వామివారి అభిషేక కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో స్వామివారిని పూజించారు . అభిషేక అనంతరంస్వామి వారి తీర్థ ప్రసాదాలు భక్తులకు అందజేశారు. పై పూజా కార్యక్రమాలు అన్ని ఆలయ ప్రధాన అర్చకులు వీరేశా చార్యులు పూజాధి కార్యక్రమాలు నిర్వహించారు . అనంతరం స్వామి వారిని ప్రత్యేక పూల అలంకారాలతో అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం స్వామివారిని దర్శించుకుని కాయ కర్పూరం అందజేసి స్వామివారి ఆశీర్వచనాలు అనంతరం హనుమాన్ జయంతి ఉత్సవాల్లో స్వామివారిని దర్శించుకున్న భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం కార్యక్రమం అనంతరం స్వామివారిని ప్రత్యేక పుల్ల పల్లకిలో అలంకరించి మంగళ వాయిద్యాలు నడుమ స్వామివారి గ్రామోత్సవం వైభవంగా గ్రామోత్సవం వెంబడి మంగళ వాయిద్యాలు బాణాసంచా పేలుస్తూ భక్తులు జై హనుమాన్ నినా దాలతో హోరెత్తించారు. స్వామి వారి గ్రామోత్సవం వెంటపడి భక్తులకు పులిహోర వంటి ప్రసాదాలు గ్రా మోత్సవం వెంబడి సీతారాముల హను మాన్ వేషాదరణ ప్రజలను ఆకట్టు కున్నది. స్వామివారిని దర్శించుకున్న వారి మున్సిపల్ కమిషనర్ నరసిం హారెడ్డి ప్రముఖ ఆర్యవైశ్య వర్గ సంఘం అధ్యక్షులు కే.వి సుబ్బారావు దం పతులు వస్త్ర వ్యాపారి విష్ణుప్రియ నాగేంద్ర. వార్త మేనేజర్ వెంకటేశ్వర రావు దంపతులు . ముచ్చర్ల సుధాకర్ దంపతులు ఉపాధ్యాయుడు పణిరావు పాల్గొన్నారు అనంతరం వారికి ఆలయ నిర్వాహకులు రమణ వారికి శాలువా లతో సన్మానించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. పూజాది కార్యక్రమంలో భక్తులు ఆలయ నిర్వహా కులు తదితరులు పాల్గొన్నారు.



## జగన్ పథకాలు రద్దు చేసి కూటమి ప్రభుత్వం ఏం సాధిస్తుంది

మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** జగన్ పథకాలు రద్దు చేసి కూటమి ప్రభుత్వం ఏం సాధిస్తుందని వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, ప్రొద్దుటూరు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ప్రశ్నించారు. గురువారం స్థానిక ఆయన నివాసంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ 2019 నుండి 2024 వర కు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో వుండి జగన్ మోహన్ రెడ్డి ముఖ్య మంత్రిగా వున్న సమయంలో రాష్ట్ర ప్రజలకు మేలు చేసేందుకు, సామాన్యు లకు మేలు చేసేందుకు నూతన సంస్కరణలు ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. వాలంటీర్ల వ్యవస్థను ప్రవేశ పెట్టి ప్రతి 50 ఇళ్ళకు ఒక వాలంటీర్ ద్వారా ప్రభుత్వ పథకాలు, సంక్షేమం అర్హులకు నిష్పక్షపాతంగా అందజేశారని, ఇంటి వద్దనే ఫించన్లతో పాటు ప్రతి ఆరు నెలలకు నూతన ఫించన్ల మంజూరు చేయించారని వివరించారు. ఇంటి వద్దకే రేషన్ బియ్యం వాహనాలను ప్రవేశ పెట్టి చౌకదుకాణాల వద్ద పడిగాపులు కాసే స్థితి నుండి ప్రజలకు ఉపశమనం కలగించడంతో పాటు వారి రోజు వారి పనులకు ఏమాత్రం ఇబ్బంది కలగ కుండా చేశామని గుర్తు చేశారు. ఇంటింటికి చెత్త సేకరణ వాహనాల ద్వారా అపరిశుభ్ర వాతావరణం తొలగించి, అంటువ్యాధుల వ్యాప్తిని నివారించామ న్నారు. ఆరోగ్యశ్రీకి పునరుత్తేజం కల్పిస్తూ అధిక జబ్బులను చేర్చడంతో పాటు, 25 లక్షలకు పెంచడం, శస్త్రచికిత్స చేసుకున్న వారికి ఆర్థిక సహాయం, వీటితో పాటు పాలనను సరళతరం చేసేందుకు సచివాలయాల ఏర్పాటు, రైతాంగ సమస్యల పరిష్కారం కోసం రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేశామని వివ రించారు. విద్యార్థులకు గోరుముద్ద ద్వారా నాణ్యమైన భోజనం, నాడు నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాల ఆధునీకరణ, ప్రభుత్వ పాఠశాలలో డిజిటల్ విద్య, ఇంగ్లీష్ మీడియం, సెంట్రల్ సిలబస్, వంటివి తీసికొని వచ్చామని గుర్తు చేశారు. గతంలో ఎన్నడూ లేని విధంగా మెడికల్ కాలేజీలు నిర్మించి పేద, మధ్యతరగతి విద్యార్థులకు మెడిసిన్ కలను సాకారం చేసేందుకు కృషి చేశార న్నారు. కాగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 11 నెలల కాలంలో వాలంటీర్ల వ్యవస్థను రద్దు చేయడంతో పాటు, చెత్త పన్ను తొలగించి చెత్త వాహనాలకు, ఇంటింటికి రేషన్ బియ్యం పంపిణీ చేసే వాహనాలు తొలగించా రని విమర్శించారు. కేవలం వీటి ద్వారా ప్రజలకు జగన్ పాలనకు ప్రతిరోజూ గుర్తు రావడమే అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాడు ౧ నేడు రెండవ విడత పనులు కుంటుపడటంతో పాటు ఇంగ్లీష్ మీడియం, సెంట్రల్ సిలబస్ తో పా టు మధ్యాహ్న భోజన పథకంలో నాణ్యత లోపించిందని విమర్శించారు. మెడి కల్ కాలేజ్ లో సీట్లను వెనక్కు పంపారన్నారు. ఫీజు రీఎంబర్స్మెంట్ తో పాటు నూతన ఫించన్ల మంజూరు నిలిచిపోయిందన్నారు. ప్రొద్దుటూరు మార్కెట్ నిర్మాణానికి నిధులు లేని దుస్థితిలో వున్నారని, హామీలు ఏవిధంగా అమలు చేస్తారని ప్రశ్నించారు. ఈ నాలుగు సంవత్సరాల పాటు తాము జగన్ పాలనను ప్రజలకు గుర్తు చేయడంతో పాటు కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు పోరెడ్డి నరసింహారెడ్డి, మున్సిపల్ వైస్ ఛైర్మన్ సి.ఎస్.ఖాజామోహిద్దీన్, కౌన్సిలర్లు వరికూటి ఓబుళరెడ్డి, గుర్రం లావణ్య, రాగుల శాంతి, మన్నె సత్యం, గరిశ పాటి లక్ష్మిదేవి, పాతకోట మునివంశీధర్ రెడ్డి, బిసి నాయకులు భీమునిపల్లె నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ సత్యమ్మ తల్లికి చల్లా కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**బద్వేల్, మేజర్‌న్యూస్:** బద్వేల్ పట్టణంలోని వెలసియున్న సత్యమ్మ తల్లికి చల్ల పోసి అమ్మవారి కృపాకటాక్షాలకు పొందాలని ఆలయ నిర్వాహకులు ఈ సందర్భంగా తెలి పారు. గురువారము, ఉదయం 7గం॥ల నుండి పసుపు నీళ్ళతో అమ్మవారికిఅభిషేకము పూజారి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని 23 వతేది శుక్రవారము, ఉదయం 7గం॥లనుండి చల్లా కార్యక్రమము 24 వతేది శనివారము, ఉదయం 7గం॥లనుండి చల్లా కార్యక్రమము నిర్వహిస్తున్నామని ఆలయ నిర్వాహకులు తెలిపారు. అదేవిధంగా25 వతేది ఆదివారము, బోనాలు పెట్టుకొని అమ్మవారి సన్నిధిలో కోళ్ళు, మేకపోతులు బలిదాన కార్యక్రమము జరుగును. కావున ఈ కార్యక్రమంలో భక్తుల అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆలయ కమిటీ సభ్యులు కోరుతున్నారు.



# ఘనంగా హనుమజ్జయంతి వేడుకలు



బ్రహ్మంగారిమఠం మేజర్ న్యూస్ తిరుమల తిరుపతి దేవస్థానం,ధర్మ ప్రచార పరిషత్ వారి ఆధ్వర్యంలో పుణ్యక్షేత్రమైన బ్రహ్మంగారిమఠంలోని బద్వేల్ రోడ్డులో ఉన్న పంచముఖ ఆంజనేయ స్వామి దేవస్థానము నందు హనుమజ్జయంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భం గా పంచామృతాభిషేకం, తమలపాకు పూజలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. హనుమత్ వైభవాన్ని గురించి వక్తలు ప్రసంగించారు. ఈ సందర్భంగా భజనలు నిర్వహించి అనంతరం గ్రామోత్సవం గావించారు. కార్యక్రమంలో చాపాడు వెంకట సుబ్బారెడ్డి, దేవాలయ నిర్వాహకులు నాగయ్య, ప్రోగ్రాం అసిస్టెంట్ కడప గోపి బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చెన్నారెడ్డి కృష్ణారెడ్డి, నాగిరెడ్డి, పెంచల్ రెడ్డి, రామిరెడ్డి, నాగేశ్వరరావు, రామసుబ్బారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా హనుమాన్ శోభాయాత్ర

## జైశ్రీరామ్ జై హనుమాన్ నినాదాలతో నినదించిన హిందూ సోదరులు
## కాషాయమయంగా మారిన ప్రధాన రహదారులు



పులివెందుల మేజర్ న్యూస్ పులివెందుల పట్టణంలో గురువారం హనుమాన్ జయంతిని పురస్కరించుకొని హనుమాన్ శోభాయాత్ర వైభవంగా కొనసాగగా, జై హనుమాన్ జై శ్రీరామ్ నినాదాలతో హిందువులు నినదించగా, ప్రధాన రహదారులన్నీ కాషాయమయంగా మారాయి. హనుమాన్ జయంతిని పురస్కరించుకొని పులివెందుల నియోజకవర్గ పరిధిలో వేర్వేరు ప్రాంతాల నుండి తరలివచ్చిన హిందూ సోదరుల ఆధ్వర్యంలో నూతన ఆర్టీసీ బస్టాండ్ వద్ద గల ఆంజనేయ స్వామి ఆలయం వద్ద నుండి పులివెందులలోని ప్రధాన రహదారుల గుండా జైశ్రీరామ్ జై హనుమాన్ నినాదాలతో, ఆంజనేయుడు వేషధారణలో భక్తి పాటలతో హిందుత్వాన్ని ప్రతిబింబించేలా కార్యక్రమాలు కొనసాగాయి. ఈ కార్యక్రమంలో వరప్రసాద్, హాల్ గంగాధర్ రెడ్డి, కిషోర్, రవి, చంద్రమౌళి, హరి, వాసు, శీను ఇతర హిందూ ఐక్యవేదిక సోదరులు పాల్గొన్నారు.

# బదిలీల సహకార కేంద్రం ఏర్పాటు : యుటిఎఫ్



కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ ఉపాధ్యాయ బదిలీలకు సంబంధించి కడప యుటిఎఫ్ భవన్ నందు సహకార కేంద్రం ఏర్పాటు చేసినట్లు యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరాజా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్ బాబు తెలిపారు. గురువారం సాయంత్రం కడప యుటిఎఫ్ భవన్ నందు ఉపాధ్యాయ సహకార కేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా లక్ష్మి రాజా, పాలెం మహేష్‌బాబు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఉపాధ్యాయ బదిలీల చట్టాన్ని తీసుకుని వచ్చి మొదటిసారిగా బదిలీలు జరుపు తున్నదని, బదిలీలకు సంబంధించిన ఏవైనా సమస్యల పరిష్కారానికి ఆన్లైన్లో అప్లికేషన్ సబ్మిట్ చేయుటకు, బదిలీల ప్రక్రియలో తలెత్తే సమస్యలపై ఉపాధ్యాయులకు అవగాహన కల్పించడానికి యుటిఎఫ్ కడప జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ సహకార కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. బదిలీలకు అర్హత కలిగిన ఉపాధ్యాయులందరూ ఇబ్బందులకు గురికాకుండా వారికి మార్గదర్శకత్వం అందించే విధంగా బదిలీల ప్రక్రియ ముగిసే వరకు యుటిఎఫ్ భవన్లో సహకార కేంద్రాన్ని నిరంతరం నిర్వహిస్తామని తెలిపారు. జిల్లా లోని ఉపాధ్యాయులందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని బదిలీలలో ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా జాగ్రత్త వహించగలరని తెలిపారు.

# ఒంటెవాహనంపై సంజీవరాయస్వామి

## వైభవంగా వెల్లాలలో హనుమజ్జయంతి

రాజుపాళెం,మేజర్ న్యూస్: త్రేతా యుగం నాటి చరిత్ర కలిగినవెల్లాల శ్రీ చెన్నకేశవ సంజీవరాయ స్వామి పుణ్యక్షేత్రంలో గురువారం హనుమజ్జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి చుట్టుపక్కల గ్రామాల నుంచే కాకుండా వివిధ ప్రాంతాల నుంచి శ్రీ సంజీవరాయస్వామిని భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకున్నారు రామ రావణ సంగ్రామ సమయంలో లక్ష్మణుడు మూర్చ చెందగా సంజీవిని మూలిక అన్వేషణలో ఉన్న వాయు పుత్రుడు శ్రీ ఆంజనేయ స్వామి ఈక్షేత్రంలో కాసేపు ఆగారని చరిత్ర ఆధారంగా తెలుస్తోంది అంతటి విశిష్టత కలిగిన శ్రీ సంజీవరాయ స్వామికి తెల్లవారుజాము నుండి అభిషేకాలు ఆకు పూజలు వడమాల తదితర పూజా కార్యక్రమాలు అర్చకులు ఘనంగా నిర్వహించారు బ్రహ్మోత్సవాల కమిటీ సభ్యులు గంగిరెడ్డి లక్ష్మీనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ఇక్కడికి వచ్చిన భక్తులకు ప్రసాదాలను అందజేశారు సాయంత్రంఒంటె వాహనంపై శ్రీ సంజీవరాయ స్వామి గ్రామోత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు మేళ తాళాలు భజన సంకీర్తనల మధ్య స్వామి వారి ఉత్సవం ఆలయ మాడవీధుల్లో వైభవంగా సాగింది



ఈ గ్రామోత్సవంలో ఉభయ దారులు ఆలయ మాజీ చైర్మన్ కానాల విజయలక్ష్మి కానాల బలరామిరెడ్డి పగిడాల సర్పంచ్ కానాల రాధ ఆలయ సీనియర్ అసిస్టెంట్ రామమోహన్ చంద్రశేఖర్ రెడ్డి అర్చకులు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు

# భావన టౌన్షిప్ లోని ప్రభుత్వ భూములను తక్షణమే స్వాధీనం చేసుకోవాలి

## ఆర్‌సిపి రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్ రెడ్డి

కడప ప్రతినిధి – మేజర్ న్యూస్ బుద్ధ రియల్ ఎస్టేట్ మాఫియా తమ అనుబంధ వెంచరైన భావన టౌన్షిప్ లోని ప్రభుత్వ భూములను కలెక్టర్ నివేదిక ఆధారంగా తక్షణమే స్వాధీనం చేసుకోవాలని ఇందులో పాత్రధారులైన అందరిపై అధికారులు, అనధికారులు క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆర్సీపీ రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్ రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం కడప ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. చింతకొమ్మదిన్నె మండలం ఊటుకూరు గ్రామ పొలంలోని భావన టౌన్షిప్ ను ప్రభుత్వ భూములలో అక్రమంగా నిర్మించారని,ఈ విషయంపై గత వైసిపి ప్రభుత్వంలోను ఇప్పుడు ఆర్సిపి స్వతంత్రంగాను, కాంగ్రెస్ టిడిపి, సీపీఐ, ఇతర ప్రజా సంఘాలతో కలిసి అనేక పోరాటాలు చేసిందని తెలిపారు. మాతో పాటు ఉద్యమంలో ఉన్న ఆనాటి ప్రతిపక్ష, నేటి అధికార పార్టీ నాయకులైన పుత్తా నరసింహారెడ్డి, పుత్తా చైతన్య రెడ్డి కూడా ఇవి ప్రభుత్వ భూములని, స్వాధీనం చేసుకోవాలని జిల్లా, రాష్ట్ర స్థాయి అధికారులకు దృష్టికి తీసుకు వచ్చారు. దీనికి స్పందించిన ప్రభుత్వం కలెక్టర్ ఆధ్వర్యంలో పూర్తి స్థాయి విచారణ చేశారని తెలిపారు. ఈ విచారణ పూర్తయి నెల



రోజులు కావస్తుందన్నారు. ఈ విచారణలో భావన టౌన్షిప్ లో 18:30 ఎకరాలు ప్రభుత్వ భూమి ఉన్నట్టు నిర్ధారించారు. ఈ విషయాన్ని స్వయంగా కలెక్టర్, జెసి మా దృష్టికి, అట్లాగే ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకువచ్చారు. కానీ స్వాధీనం చేసుకోవడంలో ఆలస్యం జరుగుతుండడాన్ని రవిశంకర్ రెడ్డి ఆక్షేపించారు. బుద్ధ రియల్ ఎస్టేట్ మాఫియా సామాన్యమైన మాఫియా కాదన్నారు. రెండు మూడు రోజుల్లో స్వాధీనం చేసుకోకపోతే పెద్ద ఎత్తున ఉద్యమం ప్రారంభిస్తామని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో సభ్యులు మక్బుల్ భాష, నాయకులు లక్ష్మీదేవి, ప్రసాద్, బాల చెన్నయ్య, శంకరయ్య,వెంకటేష్, ఓబులేష్ పాల్గొన్నారు.

# దివ్యాంగ చిన్నారుల కొరకు సర్వే

వేంపల్లి, మేజర్ న్యూస్: సమగ్ర శిక్ష ,కడప జిల్లా అసిస్టెంట్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ మండల విద్యా శాఖ అధికారులు ఆదేశాలతో ఈ నెల మే 13వ తేదీ నుండి జూన్ 10వ తేదీ వరకు దివ్యాంగుల సర్వే నిర్వహిస్తున్నట్లు డిస్టిక్ ఎం ఐ ఎస్ మరియు ప్లానింగ్ కోఆర్డినేటర్ పి. లక్ష్మీనరసింహరాజు తెలియజేశారు. వేంపల్లి మండలంలొ దివ్యాంగుల సర్వేని ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐఆర్పి లు యశోద, సుజాత లు మండలంలో 18 సంవత్సరాలలోపు దివ్యాంగ చిన్నారులు పాఠశాలలో ఇంకా నమోదు కాని వారు, బడి బయట ఉన్న చిన్నారులు, ఐదు సంవత్సరముల లోపు దివ్యాంగ చిన్నారులు కొరకు సర్వే నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. వేంపల్లి మండలంలో ఎనిమిది మంది కొత్తగా గుర్తించినట్లు తెలిపారు. అన్ని భవిత కేంద్రాలలో దివ్యాంగుల



నమోదు శాతాన్ని పెంచాలని లక్ష్మీనరసింహ రాజు తెలియజేశారు. ఇంకా మండలంలో ఎవరైనా దివ్యాంగ చిన్నారులు పాఠశాలలో నమోదు కాని వాళ్ళు ఉంటే వాళ్ళు భవిత కేంద్రాన్ని సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో ఐఈఆర్పిలు యశోద, సుజాత, ఎంఐఎస్ కోఆర్డినేటర్ అబ్దుల్ ఖాదర్ తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# హనుమజ్జయంతిని నిర్వహించిన తులసి రెడ్డి దంపతులు

వేంపల్లి, మేజర్ న్యూస్: హనుమజ్జయంతిని గురువారం వేంపల్లి లో తులసి రెడ్డి దంపతులు, కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ తులసి రెడ్డి మాట్లాడుతూ హనుమజ్జయంతి హిందువులకు అతి పవిత్రమైన, ముఖ్యమైన పండుగ అన్నారుఅతి ప్రాచీన కాలం లో వైశాఖ మాసం, బహుళ దశమి నాడు,పూర్వ భాద్రా నక్షత్రంలో తిరుమల ఏడు కొండల్లో ఒకటైన అంజనాద్రి కొండమీద వాయుదేవుని వరప్రసాదంతో అంజనా దేవి,కేసరి అనబడు వానర పుణ్య దంపతులకు హనుమంతుడు జన్మించాడని పరాశర సంహిత,శివ మహాపురాణం చెబుతున్నాయి. హనుమంతుడిని ఆంజనేయుడని,అంజనీ పుత్రుడని, వాయుసుతుడని, పవన కుమారుడని కూడా పిలుస్తారు. హనుమంతుడు లేకపోతే రామాయణమే లేదని తులసిరెడ్డి అన్నారు. కార్యక్రమం లో తులసి రెడ్డి



సతీమణి నరెడ్డి అలిమేలమ్మ, పులివెందుల నియో జకవర్గం కాంగ్రెస్ పార్టీ సమన్వయ కర్త ధ్రువ కుమార్ రెడ్డి,వేంపల్లి మండల శాఖ అధ్యక్షుడు రామకృష్ణ, రామాంజనేయ రెడ్డి,జిల్లా ఉపాధ్య క్షుడు డాక్టర్. సుబ్రమణ్యం, అమర్‌నాథ్ రెడ్డి, ఉత్తన్న,వేమయ్య, రమణ, నాగరాజు, వినయ్, అశ్విత్,సాయి పాల్గొన్నారు.

# మోడల్ డీఎస్సీ పరీక్షను జయప్రదం చేయండి: డివైఎఫ్ఐ




**జమ్మలమడుగు మేజర్‌న్యూస్:** డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఈనెల 28 న జరిగే మోడల్ డీఎస్సీ జయప్రదం చేయాలని జిల్లా కార్యదర్శి వీరణాల.శివకుమార్ తెలిపారు. గురువారం జమ్మలమడుగు నందు విలేఖరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూడా మోడల్ డీఎస్సీ పరీక్ష నిర్వహిస్తున్నామని అన్నారు.పరీక్ష ఎస్జీటీ అభ్యంతులకు మాత్రమే నని అన్నారు.ముఖ్యంగా డివైఎఫ్ఐ పోరాట ఫలితంగా రాష్ట్రంలో డీఎస్సీ నోటిఫికేషన్ సాధించడం జరిగిందని తెలిపారు.ఈ క్రమంలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో మోడల్ డీఎస్సీ నిర్వహిస్తున్నామని అన్నారు. మోడల్ డీఎస్సీ పేపర్ ను ప్రముఖ విద్యావేత్త మాజీ ఎమ్మెల్సీ లక్ష్మణ రావు చేత తయారుచేయబడుతుందని అన్నారు.రాబోవు డీఎస్సీ పరీక్షకు ఈ మోడల్ పరీక్ష ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు.ఎస్జీటీ అభ్యర్థులకు మాత్రమే పరీక్ష నిర్వహిస్తున్నామని అభ్యర్థులు గమనించాలని తెలిపారు.జిల్లా ఎంట్రీ ఫీజు 50 రూపాయలు అన్నారు.జిల్లా లోని అభ్యర్థులు డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించే మోడల్ డీఎస్సీ పరీక్ష ను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.సంప్రదించాల్సిన నెంబరు 9912758515 నెంబర్లకు ఫోన్ చేసి పేర్లు నమోదు చేసుకోవాలని అన్నారు. జమ్మలమడుగు లోని ఎస్‌పి డిగ్రీ కాలేజీలో మరియు అలాగే కడప లో వెంకటసాయి కోచింగ్ సెంటర్లో, యూటీఎఫ్ భవన్ నందు కూడా పేర్లు నమోదు చేసుకోవచ్చని పరీక్షా కేంద్రం కూడా అక్కడే ఉంటుందన్నారు.సమావేశంలో కృష్ణా రెడ్డి పాల్గొన్నారు.

# రైతులకు నాణ్యమైన విత్తనాలను, ఎరువులను అందజేయాలి

### నూతన ఎరువుల దుకాణాన్ని ప్రారంభించిన ఏవో అమర్నాథ్ రెడ్డి



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** రైతులకు నాణ్యమైన ఎరువులు, పురుగుల మందులు అందించాలని, నాణ్యమైన విత్తనాలు రైతు పొలంలో వేస్తే మంచి దిగుబడి వస్తుందని మండల వ్యవసాయ అధికారి అమర్నాథ్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రమైన దువ్వూరులో నూతనంగా మేధాఆగ్రో ప్రొడక్ట్స్ అండ్ సర్వీస్ ఎరువుల దుకాణాన్ని, రాజశేఖర్ రెడ్డి శ్రీనివాసులు రెడ్డి, ఏర్పాటుచేసిన దుకాణములు వ్యవసాయ అధికారి అమర్నాథ్ రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో బోరెడ్డి వెంకటరమణారెడ్డి, పెద్ద జొన్నవరం వెంకటేశ్వర్ రెడ్డి, పాపినిని రాంబాబు, రెడ్డి సంఘం రాష్ట్ర నాయకులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

# శ్రద్ధ పెడితే గణితంలో మంచి మార్కులు సాధించొచ్చు

### గణితం మాస్టర్ టి. సుబ్రహ్మణ్యం



**కడప సిటీ, మేజర్‌న్యూస్:** జిల్లా కేంద్ర గ్రంథాలయంలో నేడు వేసవి విజ్ఞానం తరగతుల్లో విద్యార్థులకు మాథ్స్ టీచర్ తుంగసుబ్రహ్మణ్యం గారు శులభ శైలిలో గణితం ఎలా నేర్చుకోవాలో విద్యార్థులకు నేర్పించారు, విద్యార్థులు కొంత శ్రద్ధ పెడితే గణితం లో మంచి మార్కులు సాధించొచ్చు అని గణిత మాస్టర్ టి సుబ్రమణ్యం తెలిపారు. అన్నింటి కంటే గణితం సబ్జెక్ట్ సులభంగా అర్థం చేసుకోవచ్చని తెలియ తెలియజేసారు. గురువారం ఉదయం కథ సమయం లో విద్యార్థులతో కథలు చదివించడం జరిగింది. అనంతరం విద్యార్థులతో వ్యాయమ ఉపాధ్యాని శ్రీమతి భారతి గారు విద్యార్థులతో యోగా, ఇండోర్ గేమ్స్ ఆడించడం జరిగింది ఈ సమ్మర్ క్యాంపుకు పట్టణం లోని వివిధ స్కూల్ విద్యార్థులు అధిక సంఖ్య లో హాజరు కావడం జరిగింది.ఈ కార్యక్రమం లో జిల్లా కేంద్ర గ్రంథాలయ సిబ్బంది లైబ్రెరియన్ సుబ్రహ్మణ్యం, జేమ్స్, రికార్డ్ అసిస్టెంట్ గౌస్, రమణ, సుబ్బమ్మ, పాఠకులు, విద్యార్థుల తల్లి తండ్రులు తదితరులు హాజరుయ్యారు.

# నైపుణ్యాభివృద్ధికి నిదర్శనం బాలల వేసవి వినోదం



**కడప సిటీ, మేజర్‌న్యూస్:** జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో 'వేసవి వినోదం' పేరిట నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంపులో ఈరోజు నాలుగవ రోజు వినోదం అనే ప్రత్యేక అంశానికి అంకితమైంది. ఇందులో విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్, ఒరిగామి, మరియు క్రీడలు వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు సమీర్‌బాషా మాట్లాడుతూ విద్యార్థులు స్పోకెన్ ఇంగ్లీష్ తరగతుల్లో ప్రత్యేకంగా బేసిక్ కమ్యూనికేషన్ స్కిల్స్‌ను అభ్యసించగా, క్రాఫ్ట్, ఒరిగామి ద్వారా చేతి పనులకు ప్రోత్సాహం లభించిందని, క్రీడల ద్వారా మానసిక ఉల్లాసంతో పాటు బృందపాటితనాన్ని విద్యార్థులు నేర్చుకున్నారని పేర్కొన్నారు. ఈ క్యాంపులో విద్యార్థులు పరదర్శిస్తున్న చురుకుదనం, శ్రద్ధ నిర్వాహకులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక సీనియర్ నాయకులు వెంకటేశ్వర్లు రిసోర్స్ పర్సన్స్ రంగ నాయకులు, గఫూర్, కామేశ్వరమ్మ, నరసింహులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వై.ఎస్. షర్మిల రెడ్డి అరెస్టును తీవ్రంగా ఖండించిన డీసీసీ అధ్యక్షురాలు ఎన్.డి. విజయ జ్యోతి



**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** విశాఖపట్నంలో వై.ఎస్. షర్మిల రెడ్డిని పోలీసులు అరెస్ట్ చేసిన తీరును జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఎన్.డి. విజయ జ్యోతి తీవ్రంగా ఖండించారు. గురువారం కడప నగరంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ విశాఖ ఉక్కు కర్మాగార కార్మికుల పక్షంగా శాంతియుతంగా నిరాహార దీక్ష చేపట్టిన సమయంలో షర్మిల రెడ్డి దీక్షను భంగ పరచడం, ఆమెను అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్య, రాజ్యాంగ విరుద్ధమని ఆమె పేర్కొన్నారు. "భారతదేశం వంటి ప్రజాస్వామ్య రాజ్యంలో ప్రతి పౌరునికి ప్రజా సమస్యలపై శాంతియుతంగా నిరసన తెలిపే హక్కు రాజ్యాంగం కల్పించింది. అలాంటి సమయంలో షర్మిల రెడ్డిని అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్య విలువలకే విరుద్ధం," అని విజయ జ్యోతి అన్నారు. విశాఖ ఉక్కు కర్మాగార కార్మికులు తమ జీవిత మరియు భవిష్యత్తు కోసం పోరాడుతున్న సమయంలో, వారి న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం గౌరవించి, ప్రజాస్వామ్య హక్కులను రక్షించాలని ఆమె డిమాండ్ చేశారు.

# హనుమాన్ జయంతి వేడుకలు



**సింహాద్రిపురం, మేజర్‌న్యూస్ :** హనుమాన్ జయంతి సందర్భంగా శ్రీనిడి వెలగల ఆంజనేయ స్వామి దేవస్థానంలో విజయమైన పూజలు జరుగబడ్డాయి ఉదయం స్వామివారికి మహా సంప్రోక్షణ గణపతి పూజ శ్రీ ఆంజనేయ స్వామి వారికి పంచామృతాభిషేకం నాగవల్లిక ఆకు పూజ సింధూర పూజ ఆలయ ప్రాకారోత్సవం మొదలైన పూజా కార్యక్రమాలు జరుగబడ్డాయి పూజా కార్యక్రమాలలో ఆలయ ధర్మకర్త లక్ష్మీనారాయణ రెడ్డి కమల్ నాథ్ రెడ్డి దంపతులు జోగి రెడ్డి దంపతులు పాల్గొన్నారు. హిమకుంట్ల గురిజాల కసుమూరు సింహాద్రిపురం చుట్టు పక్కల గ్రామాల ప్రజలు పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి పునీతులయ్యారు పై పూజా కార్యక్రమాలు అన్ని ఆలయ ప్రధాన అర్చకులు మధుసూదన్ శర్మ గారిచే జరుగబడ్డాయి. ఈ కార్యక్రమంలో భక్తులు ఆలయ నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆంజనేయస్వామి జయంతి ఉత్సవం



**జమ్మలమడుగు (మైలవరం)మేజర్‌న్యూస్:** మైలవరం మండలం లోని గొల్లపల్లి గ్రామంలో గురువారం ఆంజనేయ స్వామి జయంతి ఘనంగా జరిగింది.ఈ ఉత్సవంలో గొల్లపల్లి గ్రామ పెద్దలుప్రజలు పాల్గొన్నారు అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారని గ్రామ పెద్దలు దేవాలయ ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి ఆశీర్వాదం పొందారు.

# ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



**చాపాడు, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని విశ్వనాథపురం గ్రామంలో వెలసిన శ్రీ వీరాంజనేయస్వామి జయంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ ఆంజనేయస్వామి వారికి ప్రత్యేక పూజలు మరియు అభిషేకాలు నిర్వహించారు. అనంతరం దర్శనానికి వచ్చిన భక్త కోటి జనాలకు అయా ఆలయా కమిటీ నిర్వాహకులు అన్నదాన కార్యక్ర మాలను నిర్వహించారు. అనంతరం శ్రీ వీరాంజనేయస్వామి వారి గ్రామస్తవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులతోపాటు చుట్టు ప్రక్క గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు.

# గ్రంథాలయాలు విజ్ఞాన బాండాగారాలు



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** గ్రంథాలయాలు విజ్ఞాన బాండాగారాలని రచయిత చదువుల బాబు, ఉపాధ్యాయుడు డి. ఖాసీం తెలిపారు. గురువారం రామేశ్వరం బాలబాలికల గ్రంథాలయం ఆధ్వర్యంలో స్థానిక వసంతపేట మున్సిపల్ హైస్కూల్ నందు నిర్వహిస్తున్న గ్రంథాలయ సమ్మర్ క్యాంప్‌లో భాగంగా వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన బాండాగారాలని, విద్యాభివృద్ధికి ఎంతో ప్రయోజనకరమని, విజ్ఞాన సముపార్జనకు ఉపయోగమని వివరించారు. అనంతరం విద్యార్థుల చేత దేశభక్తి గీతాలు పాడించారు. జిరాఫీ చెస్ కోచ్‌లు జిరాఫీ చెస్, క్యారమ్ బోర్డు ఆడించారు. ఈ కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయుడు ప్రవీణ్ కుమార్, గ్రంథాలయ రికార్డు అసిస్టెంట్ ఇబ్రాం సాహెబ్, విద్యార్థులు పాల్గొన్నారు.

# భక్తులతో ఆంజనేయ స్వామి దేవాలయాలు కిట కిట



**కడప రూరల్, మేజర్‌న్యూస్:** వాయు పుత్రుడు, అంజనీ కుమారుడు, శ్రీరామ బంటు ఆంజనేయ జయంతి పురస్కరించుకొని నగరంలోని ఆంజనేయ స్వామి దేవాలయాలు గురువారం భక్తులతో కిటకిటలాడాయి. పాత బస్టాండ్ గాలి దేవర ఆంజనేయ స్వామి దేవాలయం, రాజీవ్ మార్గ్ వద్ద ఆంజనేయ స్వామి దేవాలయం, చలమారెడ్డి పల్లి లో వెలసిన శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం, రాయచోటి రోడ్ లో ఉన్న పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయాలలో స్వామివారికి ఉదయాన్నే అర్చకులు ప్రత్యేక అలంకరణలు, పూజలు నిర్వహించి, స్వామివారి దర్శనానికి భక్తులను అనుమతించారు. భక్తులు స్వామి వారికి ఆకు పూజలు నిర్వహించి, నైవేద్యాలు సమర్పించి, కొబ్బరికాయలు కొట్టి చల్లగా చూడాలని స్వామివారిని వేడుకొన్నారు. అల్మాస్ పేట అభయ ఆంజనేయ స్వామిని, కడప జిల్లా టిడిపి అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి దర్శించి , స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహింప చేశారు. అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి, ఆయన భక్తులకు భగవంతుని ప్రసాదంగా భోజనాన్ని అందించారు.పలు దేవాలయాల వద్ద పెద్ద ఎత్తున భక్తులు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

# ఏపీఐఐసీ అడ్వైజరీ కమిటీ ఎన్నిక




యర్రగుంట్ల రూరల్ మేజర్ న్యూస్: ఏపీఐఐసీ (ఐలా) ఆధ్వర్యంలో యర్రగుంట్ల కమిటీ ఎన్నుకోవడం జరిగిందని ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ శ్రీనివాసమూర్తి అన్నారు. గురువారం యర్రగుంట్ల నాపరాయి పరిశ్రమ యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అడ్వైజరీ కమిటీలో జె లక్ష్మీసుజాత, వై.అంజనమ్మ, జి పెద్దిరెడ్డి, కె రామమునిరెడ్డి, వై రామఓబులరెడ్డి ఐదు మంది సభ్యులను మెంబర్లుగా ఎన్నుకున్నారు . వీరితో పాటు ఏపీఐఐసీ జోనల్ మేనేజరు కె శ్రీనివాసమూర్తి, డిప్యూటీ జోనల్ మేనేజర్ పి కమలాకర్, సర్వేయర్ ఎం ఎన్ ప్రసాద్ రెడ్డి కమిటీ సభ్యులుగా ఉంటారు. ప్రస్తుతము ఈ కమిటీ సభ్యులు ఆరు నెలల వరకు కార్య నిర్వాహకులుగా ఉంటారు. ఆ లోపు మేనేజ్మెంట్ కమిటీని ఎన్నుకోవడం జరుగుతుంది. ఇండస్ట్రియల్ ఎస్టేట్ ప్రారంభం అయినప్పటి నుంచి ఇప్పటివరకు ఏపీఐఐసీ ఐలా ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు చేయబడ లేదు. ఏపీఐఐసీ ఐలా ఆధ్వర్యంలో 68 నాపరాయి యూనిట్లు ఉన్నాయని చెప్పారు.

# మోడల్ డీఎస్సీని జయప్రదం చేయండి

## డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని



బద్వేల్ మేజర్ న్యూస్..భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ కడప జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 28న మోడల్ డీఎస్సీ పరీక్ష నిర్వహిస్తున్నామని మోడల్ డీఎస్సీ నిరుద్యోగులకు ఒక మార్గదర్శనమని డివైఎఫ్ జిల్లా అధ్యక్షులు చిన్ని తెలిపారు. ఈ పరీక్షను డీఎస్సీ అభ్యర్థులు సద్వినియోగం చేసుకొని జయప్రదం చేయాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని తెలిపారు గురువారం బద్వేల్ పట్టణంలోని స్థానిక సుందరయ్య భవనం నందు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎస్కే మస్తాన్ షరీఫ్, ఎస్ కే ఆదిల్ లతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగిందిఈ సమావేశాన్ని ఉద్దేశించి డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని మాట్లాడుతూ.... డివైఎఫ్ఐ పోరాట ఫలితంగా రాష్ట్రంలో డీఎస్సీ నోటిఫికేషన్ సాధించడం జరిగిందని తెలిపారు ఈ క్రమంలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో మోడల్ డీఎస్సీ నిర్వహిస్తున్నామని అన్నారు ఈ మోడల్ డీఎస్సీ పేపర్ ను ప్రముఖ విద్యావేత్త మాజీ ఎమ్మెల్సీ లక్ష్మణరావు గారు చేత తయారుచేయబడుతుందని అన్నారు రాబోవు డీఎస్సీ పరీక్షకు ఈ మోడల్ పరీక్ష ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు ఎస్జీటీ అభ్యర్థులకు మాత్రమే పరీక్ష నిర్వహిస్తున్నామని అభ్యర్థులు గమనించాలని తెలిపారు ఎగ్జామ్ ఎంట్రీ ఫీజు 50 రూపాయలు అన్నారు జిల్లాలోని అభ్యర్థులు డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించే మోడల్ డీఎస్సీ పరీక్షను సద్వినియోగం చేసుకోవాలని వారన్నారు సంప్రదించవలసిన నెంబర్ 9059414222, 7799506227, 8247236311,8143256458. నెంబర్లకు ఫోన్ చేసి పేర్లు నమోదు చేసుకోవాలని వారు అన్నారు ఈ ఎగ్జామ్ నిర్వహించే హాలు మైదుకూరు రోడ్డు నందు ఉన్న గౌతమ్ జూనియర్ కాలేజ్ లో ఎగ్జామ్ నిర్వహిస్తామని వారు తెలిపారు కావున బద్వేల్ నియోజకవర్గంలో ఉన్నటువంటి డీఎస్సీ కి ప్రిపేర్ అవుతున్న అభ్యర్థులు సకాలంలో వారి పేర్లు నమోదు చేయించుకోవాలని ఆయన కోరారు..

# ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



దువ్వూరు,మేజర్ న్యూస్ : హనుమాన్ జయంతి సందర్భంగా దువ్వూరు మండలంలో ఘనంగా పూజలు నిర్వహించారు. పాతదువ్వూరు శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయంలో వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి, వేకువ జామునుండే ఆలయ పూజారి నరసింహ స్వామి అధ్యక్షతన, స్వామి వారికి ఆకుపూజ పంచామృత ఆభీషేఖములు, ఆలయ ధర్మకర్తల ఆధ్వర్యంలో హెూమములు నిర్వహించి పెద్ద సంఖ్యలో పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదములు అన్నధాన కార్యక్రమాలు నిర్వహించారు, ఆళయంలో గ్రామస్తులు నిర్వహించిన చెక్కబజన భక్తులను ఆలరించింది. వచ్చిన భక్తులందరికీ ఆలయ కమిటీ చైర్మన్ పసల చిన్న వీరయ్య దంపతులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే మండల పరిధిలోని గుడిపాడు, నీలాపురం గ్రామ సమీపంలోని కోంద్రాయిడు సెల వద్ద వెలసిన శ్రీ అభయాంజనేయ స్వామి గుడిలో, ఆంజనేయ స్వామికి ఘనంగా పూజలు నిర్వహించి హనుమాన్ జయంతి వేడుకలు జరుపుకున్నారు. మహిళల చే కోలాటం, రాత్రి హరి భజన వంటి కార్యక్రమాలు నిర్వహించారు

# కాషాయ జెండాలతో మోటార్ వాహనాలతో శోభాయాత్ర

## జైశ్రీరాం అంటూ కదం తొక్కిన భక్తులు

## పోరుమామిళ్ల బైపాస్ హనుమాన్ గుడి నుంచి శోభాయాత్ర ప్రారంభం



బద్వేల్ మేజర్ న్యూస్: బద్వేల్ పట్టణంలోని పోరుమామిళ్ల బైపాస్ రోడ్డు నందు వెలసి ఉన్న హనుమాన్ టెంపుల్ కి భక్తులు చేరుకొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆలయం నుంచి నుంచి గురువారం రామ భక్తులు కాషాయ జెండాలు చేతపట్టుకొని మోటారు వాహనాలతో నిర్వహించిన శోభాయాత్రకు విశేష స్పందన లభించింది. ఈ యాత్ర పట్టణంలోని ప్రధాన రహదారుల వెంబడి జైశ్రీరామ్ అంటూ జై జై హనుమాన్ అంటూ భక్తి గీతాలు పట్టిస్తూ పట్టణ అంతా భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రామ భక్తులు మాట్లాడుతు హనుమాన్ జయంతి పురస్కరించుకొని ఈ శోభాయాత్రను నిర్వహించిన్నట్లు తెలిపారు. ఈ శోభాయాత్రకు హిందూ ఐక్యతకు ప్రతిరూపముగా మారాలని వారు ఆకాంక్షించారు. అదేవిధంగా శోభయాత్రలో పాల్గొని వారు ప్రతి ప్రతి ఒక్కరూ కాషాయం జెండా పట్టుకుని జైశ్రీరామ్ జై హనుమాన్ అంటూ కదం తొక్కినారని చెప్పారు. ఈ శోభాయాత్రను నాలుగు ప్రధాన రహదారుల వెంబడి భారీగా నిర్వహించామన్నారు. హిందూ శక్తిని చాటి చెప్పే ప్రయత్నంలో భాగంగా శోభ యాత్ర నిర్వహించామన్నారు. ఈ యాత్రలో స్వచ్ఛందంగా పాల్గొన వారికి హనుమాన్ టెంపుల్ నిర్వాహకులు ధన్యవాదాలు తెలిపారు.

# అన్నదాన కార్యక్రమాల్లో వైయస్ మనోహర్ రెడ్డి

## ప్రత్యేక పూజలు అందుకున్న పుర ప్రముఖులు



పులివెందుల మేజర్ న్యూస్ పులివెందుల పట్టణ పరిధిలోని మార్కెట్ ఆంజనేయ స్వామి గుడిలో హనుమాన్ జయంతి సందర్భంగా పాత మార్కెట్ ఏరియాలో భక్తులందరికీ అందరికీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ ఇంచార్జ్ మనోహర్ రెడ్డి పులివెందుల పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి వైసీపీ నాయకుల ప్రతాపరెడ్డి చలమారెడ్డి చంద్రమౌళి బ్యాటరీల ప్రసాదు లు హాజరైయి అంజన్నకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొని అన్నదాన కార్యక్రమం చేయడం జరిగినది. ఆలయ నిర్వాహకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు

# వేటూరి సుందర రామమూర్తి గీతాలు అజరామరం

## ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి



కడప టౌన్ మేజర్ న్యూస్ : వేటూరి సుందర రామమూర్తి దివి నుండి భువికేగినా ఆయన పాటలు అజరామరాలని, నిత్యం తెలుగు వారి నాలుకలపై సుస్వరాలని, ఇటు క్లాస్ అటు మాస్ పాటు రాయడంలో దిట్ట అని వైయస్సార్ జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి అన్నారు. రచయితల సంఘం ఆధ్వర్యంలో గురువారం కడప స్థానిక పెన్షనర్స్ ఆఫీసు లో వేటూరి సుందర రామమూర్తి 15వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. మొదట ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ 'ఓ సీత కథ 'సినిమాతో ప్రారంభించి కొన్ని వందల సినిమాల్లో దాదాపు తొమ్మిది వేల పైగా పాటలు రాశారని తెలిపారు. శంకరాభరణం,సాగర సంగమం, సప్తపది వంటి సినిమాల్లో రాసిన సంప్రదాయ పాటలతో పాటు అడవి రాముడు, జగదేకవీరుడు- అతిలోకసుందరి వంటి వందల సినిమాల్లో శృంగార భరితమైన పాటలు రాసిన శృంగార సామ్రాట్ అని కొనియాడారు.శ్రీ శ్రీ తరువాత తెలుగు పాటకు అంతర్జాతీయ కీర్తినార్జించినది సుందర రామమూర్తి అని అన్నారు. మధుర కవి డాక్టర్ వెల్లాల వెంకటేశ్వరాచారి మాట్లాడుతూ వేటూరి వారు సీనియర్ ఎన్టీఆర్ మొదలుకొని నాగేశ్వరరావు, కృష్ణ, శోభన్ బాబు, కృష్ణంరాజు, చిరంజీవి,బాలకృష్ణ, వెంకటేష్ మొదలైన ఎంతోమంది నటుల కోసం ఆయన సూపర్ హిట్స్ అందించారని, బద్రీనాథ్ సినిమాలో ఓంకారేశ్వరి అనే పాటలో 108 వైష్ణవ దివ్య స్థలాలను వ్యక్తపరచిన తీరు అద్భుతమని, ఆయన రాసిన పాటలు పండితుల నుండి పామరుల వరకు అందరినీ అలరించి ఆనందపరిచాయని, వేటూరి పాటలు తర్వాత తరాల వారికి కూడా ఎంతో స్ఫూర్తిదాయకంగా నిలిచాయని అన్నారు. కార్యక్రమంలో బ్యాంకు గంగయ్య, తుపాకుల నారాయణ, సివి కృష్ణయ్య,కెవి సుబ్బరాయుడు, కేసీ పుల్లయ్య, సోము వెంకటసుబ్బయ్య, బి.రామమోహన్ రెడ్డి, ఎం.సుబ్బరాయుడు,జి పుల్లయ్య,వర్మ పాల్గొన్నారు

# యర్రగుంట్లలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

### ఊరూరా హనుమాన్ జయంతి వేడుకలు
### దేవాలయాల వద్ద అన్నదానాలు



**ఎర్రగుంట్ల రూరల్, మేజర్‌న్యూస్:** శ్రీ హనుమాన్ జయంతి సందర్భంగా గురువారం ఎర్రగుంట్ల మండల పరిధిలోని అన్ని దేవాలయాల వద్ద ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ హనుమాన్ ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. అనంతరం దేవాలయాలకు వచ్చిన భక్త కోటి జనాలకు అయా ఆలయాల కమిటీ నిర్వాహకులు అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. చిలంకూరు గ్రామంలో శ్రీ లక్ష్మీ సమేత వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీ హనుమాన్ మూల విరాటకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే ప్రొద్దుటూరు సమీపంలోని పెన్నా నది ఒడ్డున ఉన్న శ్రీ ఆంజనేయ స్వామికి, ఎర్రగుంట్ల పొద్దుటూరు మధ్య మైలవరం కాలువ సమీపంలో ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో, ఎర్రగుంట్ల పట్టణంలోని శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయంలో హనుమాన్ జయంతి వేడుకలు అత్యంత ఘనంగా జరిగినవి.



## హనుమాన్ శోభాయాత్రలు ఎంపీ అవినాష్ రెడ్డి

### ప్రతి ఒక్కరికి హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలిపిన ఎంపి



**పులివెందుల, మేజర్‌న్యూస్:** పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని నూతన ఆర్టిసి బస్టాండ్ వద్ద గల ఆంజనేయ స్వామి ఆలయంలో ఆంజనేయ స్వామి జయంతి వేడుకలు హనుమాన్ శోభాయాత్ర వేడుకలు ఘనంగా నిర్వహించగా ఎంపీ అవినాష్ రెడ్డి పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు పొందారు.ఈ కార్యక్రమాల్లో భాగంగా హనుమాన్ జయంతి" సందర్భంగా ఆంజనేయ స్వామి గుడి కమిటీ ప్రత్యేక ఆహ్వానం మేరకు పూజలో పాల్గొన్న పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి, మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి , మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, పులివెందుల పట్టణ వైకాపా కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి, వేల్పుల రాము, నాలుగవ వార్డు కౌన్సిలర్ పార్నపల్లి కిషోర్, హిందూ ఐక్యవేదిక సభ్యులు నాయకులు, కార్యకర్తలు తదితరులు. అనంతరం పలు కార్యక్రమాలలో పాల్గొన్నారు.

## ముగ్గురు మట్కా బీటర్లు అరెస్టు



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** మూడవ పట్టణ పోలీసు స్టేషన్ పరిధిలో ముగ్గురు మట్కా బీటర్లను అరెస్టు చేసి వారి నుండి నగదు, మట్కా స్లిప్పులు, పెన్నులు స్వాధీనం చేసుకున్నామని త్రీ టౌన్ ఎస్సైలు హనుమంతు పేర్కొన్నారు. త్రీ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఆయన ఈ విషయమై మాట్లాడుతూ స్థానిక సాయి కుటీర్ రోడ్ లోనివిహంగ అపార్ట్ మెంట్ వద్ద గురువారం మధ్యాహ్నం మట్కా నిర్వహిస్తున్నారని త్రీ టౌన్ సిఐ గోవింద రెడ్డి కి అందిన సమాచారంఅందడంతో మేరకు, అక్కడ మట్కా నిర్వహిస్తున్న ఎర్రగుంట్ల మండలం, పొట్లదుర్తి గ్రామానికి చెందిన జి.విశ్వనాథ రెడ్డి, ప్రొద్దుటూరు టౌన్ ఈశ్వరరెడ్డి నగర్ కు చెందిన జె. నరసింహులు, దేవంగపేటకు చెందిన జి.వీరయ్య లను అరెస్టు చేసి వారి నుండి 95,000/- రూపాయల నగదు, 5 మట్కా స్లిప్పులు, 3 పెన్నులు స్వాధీనం చేసుకున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో త్రీ టౌన్ సిబ్బంది పాల్గొన్నారు.

# లక్ష్మీ రెడ్డి వెన్నుపోటు రాజకీయాలు మానుకో ..!

### టిడిపి రాష్ట్ర నాయకులు హరి ప్రసాద్, గోవర్ధన్



**కడప రూరల్, మేజర్‌న్యూస్:** టిడిపిలో సీనియర్ నాయకుడిగా చెప్పుకుంటున్న లక్ష్మీ రెడ్డి వెన్నుపోటు రాజకీయాలు మానుకోవాలని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శులు బాలిశెట్టి హరిప్రసాద్, గోవర్ధన్ రెడ్డిలు హితవు పలికారు. హరి టవర్స్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఏ పార్టీలో ఆయన ఉన్నప్పటికీ ఆ పార్టీకి మంచి చేయకపోగా, ఆ పార్టీకి వ్యతిరేకంగా పనిచేశారని చెప్పారు. 20 24 ఎన్నికల్లో సీటు రాకపోయేసరికి అంజద్ భాష ను ఆయన ఇంటిలో కలిసి టీడీపీ అభ్యర్థి ఓటమికి కుట్రలు చేయలేదా, ఫోన్ ద్వారా ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని మాట్లాడిన ఆడియో, వీడియో బయట పెడితే, అది మార్ఫింగ్ చేశారని, లక్ష్మీ రెడ్డి చెప్పటం సిగ్గుచేటు అన్నారు. పైకి అబద్ధం చెప్పినా నీ మనస్సాక్షి మాత్రం అబద్ధం చెప్పదన్నారు. జరిగిన ఎన్నికల్లో ఏనాడైనా మీ డివిజన్లో తెలుగుదేశంకు మెజార్టీ వచ్చిందా, తప్పులు కప్పిపుచ్చుకోవడానికి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే మాధవి పై అవాస్తవాలు మాట్లాడడం నీ వయసుకు ఏ మాత్రం సరికాదన్నారు. కడప విమానాశ్రయంలో కడప ఇన్చార్జ్, టికెట్ ఆమెకే ఇస్తున్నానని చంద్రబాబు చెప్పినా, ఆమెకు వ్యతిరేకంగా వ్యవహరిం చడంతోపాటు ఎన్నికల్లో ఇతర పార్టీలకు పనిచేయడం లక్ష్మీరెడ్డి నైజం అన్నారు. 1999 జడ్పీ ఎన్నికల్లో పార్టీకి వ్యతిరేకంగా పనిచేసినందుకు ఆయనను పార్టీ, బహిష్కరించిందని గతాన్ని గుర్తు చేశారు. ఇప్పటికైనా వెన్నుపోటు రాజకీయాలు మానుకోవాలన్నారు. ఈ సమావేశంలో రాం ప్రసాద్, సుబ్బయ్య, కొమ్మలపాటి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహానాడు విజయవంతని కృషి చేద్దాం

### ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి



**కమలాపురం, మేజర్‌న్యూస్:** కడప జిల్లా కమలాపురం నియోజకవర్గంలో మొదటిసారిగా జరుగుతున్న మహానాడు కార్యక్రమాన్ని నియోజకవర్గంలోని టిడిపి నాయకులు కార్యకర్తలు అందరం కలిసి విజయవంతం చేద్దామని ఎమ్మెల్యే పుత్తా కృష్ణచైతన్య రెడ్డి, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి తెలిపారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయానికి ఆరు మండలాల నాయకులు, కార్యకర్తలు చేరుకోవడంతో ఆ ప్రాంతం కోలాహలంగా మారింది. ముందుగా ఒక్కో మండలంలోని పంచాయతీల వారీగా, నాయకులతో జనసమీకరణకు సంబంధించి వారు సమీక్షా సమీవేశం నిర్వహించారు. ఒక్కో పంచాయతీకి ఎంతమందిని తీసుకొస్తారు. ఎన్ని వాహనాల్లో వస్తారని నాయకులను అడిగి తెలుసుకున్నారు. వీలైనంత మేరకు ఎక్కువమందిని తరలించేందుకు ఏర్పాటు చేస్తామని ఉత్సాహంగా చెప్పడంతో తండ్రీ కొడుకులు ఆనందించారు. వారు మాట్లాడుతూ మనపై ఎంతో నమ్మకంతో అధిష్టానం మన నియోజకవర్గంలోని పబ్బాపురంలో ఈ నెల 29న మహానాడు సభను నిర్వహిస్తున్నారని, మన నియోజకవర్గం నుంచి 50వేల మందిని తరలించాలని లక్ష్యంగా నిర్ణయించారన్నారు. అయితే కనీవిని రీతిలో జిల్లాలో మనమే ఎక్కువగా 60 నుంచి 70 వేల మంది తక్కువ కాకుండా వెళ్ళి మన ప్రత్యేకతను చాటాలని విజ్ఞప్తి చేయడంతో అందుకు అందరూ సమ్మతించారు. ఆరు మండలాల కన్వీనర్లు సిరిగిరెడ్డి, రాఘవరెడ్డి, లేబాకు నాగేశ్వర్ రెడ్డి, కృష్ణారెడ్డి, విజయభాస్కర్ రెడ్డి,, గంగిరెడ్డి.. భాస్కర్ రెడ్డి, ఖాదర్ బాషా, వాసుదేవ రెడ్డి దివాకర్ రెడ్డి కంకర సుబ్బారెడ్డి జంపాల నరసింహారెడ్డి, ఎల్లారెడ్డి చిన్న కృష్ణారెడ్డి, మల్లేష్ రాయల్ ప్రభాకర్ రెడ్డి, దాది రామయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిబంధనల మేరకే రేషన్ పంపిణీ

### జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్
### జూన్ 1వ తేదీ నుంచి చౌక దుకాణాల ద్వారా నిత్యావసర సరుకుల పంపిణీ

**కడప - మేజర్‌న్యూస్:** ప్రభుత్వ నిబంధనలకు లోబడి.. రేషన్ సరుకులను వినియోగదారులకు సరఫరా చేయాలని, ఉల్లంఘిస్తే వారిపై చర్యలు తప్పవని జేసీ అదితిసింగ్ రేషన్ షాపు డీలర్లకు సూచించారు. జూన్ 1 వ తేదీ నుంచి ప్రజాపంపిణీ విధానము ద్వారా పంపిణీ చేసే నిత్యావసర వస్తువులను ఎఫ్.పి. షాపుల (చౌక దుకాణాల) ద్వారానే పంపిణీ చేయడం జరుగుతుందనే అంశంపై.. గురువారం సాయంత్రం కాలెక్టరేట్ లోని సభా భవన్ లో జిల్లాలోని డీలర్లలతో జేసీ అదితిసింగ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ ఇక నుండి ప్రతి నెల 1 వతేదీ నుండి 15 వతేదీ వరకు ప్రతి రోజు ప్రభుత్వం వారు నిర్దేశించిన సమయాల్లో ఉదయము 8.00 నుండి 12.00 గంటల వరకు మరియు సా. 4.00 గంటల నుండి 8.00 గంటల వరకు ఎఫ్.పి. షాపులను తెరిచి ఉంచాలని రేషన్ డీలర్లకు ఆదేశించారు. ఎఫ్.పి. షాప్ నెం. పని వేళలు ధరలు, సరుకు నిల్వను సూచించే బోర్డును తప్పని సరిగా డిస్ప్లే చేయాలన్నారు. 65 సంవత్సరాలు పైన బడిన వారికి , దివ్యంగులకు వారి ఇంటి వద్దకే వెళ్లి రేషన్ పంపిణీ చేయాలన్నారు. ఎఫ్.పి. షాపుల పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రతిరోజు ఎంత మందికి సరుకులు సరఫరా చేస్తున్నారు అనే అంశాన్ని.. ప్రతి రేషన్ డీలర్ షాపులో ఫోటోలతో సహా రికార్డ్ చేయడం జరుగుతుందన్నారు. ఈ.పాస్, వేయింగ్ మిషన్లు కండిషన్‌లో ఉంచుకోని కార్డుదారు లందరికి ఖచ్చితమైన తూకంతో నిత్యావసర వస్తువు లను పంపిణీ చేసి రశీదును కూడా ఇవ్వాలని సూచించారు. ఎఫ్.పి. షాప్ లను ఒక మినీ మార్ట్ లాగా నిర్వహించేలా ప్రభుత్వం సన్నాహాలు చేస్తోందన్నారు. తద్వారా డీలర్లకు కొంతమేర ఆదాయం కూడా పెరుగుతుందన్నారు.



రేషన్ షాపు డీలర్ల సమస్యలు పరిస్కరిస్తాం..

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం ఇక మీదట నిత్యావసర వస్తువులు రేషన్ షాపుల ద్వారానే పంపిణీ చేయడం జరుగుతుందన్న విషయాన్ని కార్డు దారులందరు గమనించాలని, డీలర్లు కూడా ఈ విషయాన్ని ప్రతి కార్డు హోల్డర్ కుటుంబానికి తెలియజేయాలన్నారు. అనంతరం రేషన్ షాపు డీలర్లకు ఎదురయ్యే సమస్యలను జేసీ అడిగి తెలుసుకున్నారు. ఏవైనా సాంకేతిక సమస్యలు ఎదురైతే.. తమ దృష్టికి తీసుకొస్తే వెంటనే పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఓ జి. చాముండేశ్వరి, డిఎం వెంకటేశ్వర్లు, ఏఎస్ఓ రెడ్డి చంద్రిక, ఎఫ్.పి. షాపుల డీలర్లు, పౌర సరఫరాల శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నిశ్చితార్థ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డి, జడ్పీ చైర్మన్ రామ గోవింద్ రెడ్డి



**దువ్వూరు, మేజర్‌న్యూస్:** నిశ్చితార్థ వేడుకల్లో మైదుకూరు మాజీ శాసనసభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ శెట్టిపల్లె రఘురామిరెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ముత్యాల రామ గోవింద్ రెడ్డి లు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. గురువారం దువ్వూరు మండల పరిధిలోని మాచనపల్లె గ్రామ మాజీ సర్పంచ్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయ కులు కాసా సుదర్శన్ రెడ్డి కుమార్తె ఉమ మహేశ్వరి-నరేంద్ర రెడ్డి ల వివాహ నిశ్చితార్థము దువ్వూరు లోని సి వి వి కళ్యాణ మండపంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించిన మైదుకూరు మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి, ఉమ్మడి వై.యస్.ఆర్.కడప జిల్లా జడ్పీ చైర్మన్ ముత్యాల రామగోవింద రెడ్డి. ఈ కార్యక్రమంలో దువ్వూరు ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి, దువ్వూరు, చాపాడు మండల వై.యస్.ఆర్.సిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 31న సిద్ధేశ్వరం అలుగు ప్రజా శంకుస్థాపన 9వ వార్షికోత్సవ సభ

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** మే 31న సిద్ధేశ్వరం అలుగు ప్రజా శంకుస్థాపన 9వ వార్షికోత్సవం సందర్భంగా సంగమేశ్వరం వద్ద ఉదయం 11 గంటలకు భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామని రాయలసీమ సాగునీటి సాధన సమితి సభ్యులు తెలిపారు. గురువారం స్థానిక ప్రెస్ క్లబ్ లో వారు ఈ విషయమై పోస్టర్లు ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ శ్రీశైలం ప్రాజెక్టు పూర్తిగా రాయలసీమ త్రాగు, సాగునీటికే కేటాయించాలని, కృష్ణానది యాజమాన్య బోర్డు కర్నూలులో ఏర్పాటు చేయాలని, యువత భవితకు విద్యా లయాలు, పరిశ్రమలు, అమరావతి ఫ్రీజోన్తో సీమ యువతకు ఉద్యోగాలు, సీమ సమాజ ఆరోగ్యానికి జాతీయస్థాయి విద్యాలయాల ఏర్పాటు, వర్తక వాణిజ్య అభివృద్ధికి మౌలిక సదుపాయాలు కల్పించాలని, రాష్ట్ర విభజన చట్టంలోని ప్రత్యేక ప్యాకేజ్, కడప ఉక్కు, జాతీయస్థాయి వ్యవసాయ విశ్వ విద్యాలయం, హైకోర్టు, రాష్ట్రస్థాయి కార్యాలయాలు, కార్పొరేషన్లు సీమలో ఏర్పాటు చేయాలని, హంద్రీ-నీవా, తెలుగుగంగ, గాలేరు నగరి, వెలుగొండ ప్రాజెక్టులు మూడేళ్ళలో పూర్తికి చర్యలు తీసుకోవాలని, 1500 కోట్ల నిధులతో వచ్చే ఖరీఫ్కు పది లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ ఏర్పాటు చేయాలని, గుండ్రేవుల, తుంగభద్ర ఎగువ సమాంతర కాలువ, వేదవతి ఎత్తిపోతల ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టాలని, రాయలసీమలోని కార్యాలయాల తరలింపు నిలుపుదల చేయాలని, శ్రీశైలం ప్రాజెక్టు పరిరక్షణకు ప్లంజ్ పూల్ మరమ్మ త్తులు, పూడిక నివారించి శ్రీశైలంరిజర్వాయర్ జీవితకాలం పెంచడానికి "సిద్దేశ్వరం అలుగు" నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో రాయలసీమ విద్యా వంతుల వేదిక కన్వీనర్ ఎస్పీ మహమూద్, విర సం రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు వరలక్ష్మి, చైతన్య మహిళా సంఘం కన్వీనర్ పద్మ, రాయలసీమ విద్యార్థి సంఘం కన్వీనర్ హరిత, రాయలసీమ మహిళా శక్తి కన్వీనర్ లక్ష్మీదేవి, వెంకటేశ్వర్లు, సురేష్ పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** హనుమాన్ జయంతిని గురువారం ప్రొద్దుటూరులో ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా బొల్లవరం ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయం లోని హనుమాన్ ఆలయంలో, బుడ్డాయ పల్లెలోని అభయ ఆంజనేయ స్వామి వారి ఆలయంలో, వైఎంఆర్ కాలనీలోని సత్యనారాయణ స్వామి ఆలయ ప్రాంగణంలో వున్న ఆంజనేయస్వామి ఆలయంలో, పాత మార్కెట్ ఆంజనేయ స్వామి ఆలయంలో, గోపవరం హనుమాన్ ఆలయంలో, తదితర అన్ని ప్రాంతాలలో వున్న హనుమంతుని ఆల యాలలో స్వామి వారికి విశేష అభిషేకా లు, పుష్పాలంకరణ, పూజలు అర్చకులు ఘనంగా నిర్వహించారు. కాగా పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తులు స్వామి వారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## రేపటి నుండి జెవివి పిల్లల కథా వర్క్ షాప్ కథావసంతం



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో కథావసంతం 2కె25 పేరుతో ఈనెల 24, 25 తేదీల్లో రెండు రోజులపాటు నిర్వహిస్తున్నట్లు జెవివి రాష్ట్ర కార్యదర్శి తవ్వా సురేష్, జెవివి ఉపాధ్యక్షులు వేంపల్లి రాజశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా కథా వసంతం షెడ్యూల్ పోస్టర్ ను స్థానిక జెవివి ఆఫీసు నందు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో బాల సాహిత్య రచయితలు, కథా రచయితలు పాల్గొంటున్నారని వారు తెలిపారు. మొదటిరోజు కథల్లో మానవ సంబంధాలు అంశంపై బాల సాహిత్య రచయిత డాక్టర్ శ్రీనివాస మూర్తి, కథల్లో పర్యావరణ స్పృహ అంశంపై రచయిత దాదాహయత్ సెషన్లలో పాల్గొంటారని తెలిపారు. రెండవ రోజు కథల్లో ఉండాల్సిన సామాజిక అంశాలపై రాష్ట్ర తెలుగు భాషా పురస్కార గ్రహీత, రచయిత పలమనేరు బాలాజీ, కథల్లో తార్కిక దృష్టి పై జెవివి రాష్ట్ర పబ్లికేషన్స్ కన్వీనర్ డాక్టర్ దార్ల బుజ్జి బాబు, పప్పెట్ షో ను జెవివి రాష్ట్ర కమిటీ సభ్యులు పి. విజయ, కథల్లో విజువలైజేషన్ అంశంపై రచయిత్రి మాధవీ కళ పాల్గొని పిల్లలకు అనేక అంశాలపై తర్ఫీదు ఇస్తారని, ఈ రెండు రోజుల సెషన్స్ రచయితలు పి.చంద్రశేఖర్, కావూరి మారుతిల పర్యవేక్షణలో జరుగుతాయని తెలియజేశారు. ఈ అవకాశాన్ని పిల్లలు ఉపయోగించుకోవా లని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జెవివి జిల్లా గౌరవ సలహాదారులు గోపీనాథ్ రెడ్డి, నాయకులు ఈశ్వరయ్య, దేవానంద్, హాసిని, జుబేదా, గురు చందన, సోయబ్, భరత్ నరసింహ, గురు, సమరసారధి తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నఫలంగాఎండియు వాహనాలను నిలుపుదల చేయడం వల్ల వీధిన పడతాం..!

### మా కుటుంబాలను వీధిన పడకుండా ఆదుకోండి. ఎండిఎం వాహనాల ఆపరేటర్ల మోర..



**బద్వేల్, మేజర్‌న్యూస్:** బద్వేల్ నియోజకవర్గం లోని ఎండియు ఆపరేటర్లు స్థానిక గురువారం ఆర్డీవో కార్యాలయానికి వెళ్లి ఆర్డీఓ గారికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కడప జిల్లా ఎండియు యూనియన్ ట్రెజరర్ నరసింహులు మాట్లాడుతూ ఉన్నఫలంగాఎండియు వాహనాలను నిలుపుదల చేయడం వల్ల మా కుటుంబాలువీధిన పడతాయ న్నారు. యూనియన్ నాయకులతో ఎలాంటి చర్చలు లేకుండానేఎండియు వ్యవస్థను తీసివేయడం హేమమైన చర్య అని ఆయన తెలిపారు. ఏ వ్యవస్థ లోనైనా మూడు నెలలు ముందు సమాచారం ఇచ్చి లేదా నోటీసులు ఇచ్చి తొలగించడం జరుగుతుంది. కానీ మా ఎండీయూ వ్యవస్థను తొలగించడం కనీసం ఎవరికి తెలియజేయకుండా తీసివేయడం వల్ల రాష్ట్రంలో వాహనా లపై ఆధారపడి 9260 మంది అర్ధాంతరంగా రోడ్డున పడడం జరిగింద న్నారు. కరోనా కష్టకాలంలో కూడా మా ఎండీయూ వ్యవస్థ కరోనా మహ మ్మారికి భయపడకుండా ఇంటింటికి వెళ్లి రేషన్ పంపిణీ చేయడం జరిగిం దని. అదేవిధంగావిజయవాడ లో వరదలు వచ్చినప్పుడు ఎండీయూ వాహ నాలు ద్వారా ప్రతి చోటుకు వెళ్లి వరదల్లో చిక్కుకున్న బాధితుల కోసం సేవ లందించిన విషయం అందరికీ తెలుసునన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత మాపై డీలరు ఒత్తిడి ఉన్న రేషన్ పంపిణీ విషయంలో ఎక్కడ రాజీ పడలేదన్నారు . ప్రజలకు సేవలు అందించడం కొరకుఎక్కడ తలవగకుండా వాహనాలు తిప్పడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వములోముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏం.డి.యు వాహనాల వ్యవస్థను మెచ్చుకోవడం జరిగిందన్నారు. సివిల్ సప్లై మంత్రి నాదెండ్ల మనోహర్ మా వ్యవస్థ పై అపండాలు వేస్తూ రేషన్ వాహనాలలో రేషన్ మాఫియా జరిగిందనడం మంత్రికి ఎంతవరకు అది సమంజసం కాదని వారు తెలిపారు. రేషన్ మాఫియా మాకు ఎలాంటి సంబంధం లేదని వారి సందర్భంగా తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఎండియు వాహనాల కుటుంబాల వీధిన పడకుం డా ఆదుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండియు వాహనాల ఆపరేటర్లు పాల్గొనారు.

## వైభవంగా హనుమాన్ శోభాయాత్ర

### జైశ్రీరామ్ జై హనుమాన్ నినాదాలతో నినదించిన హిందూ సోదరులు కాషాయమయంగా మారిన ప్రధాన రహదారులు



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణంలో గురువారం హనుమాన్ జయంతిని పురస్కరించుకొని హనుమాన్ శోభాయాత్ర వైభవంగా కొనసాగగా, జై హనుమాన్ జై శ్రీరామ్ నినాదాలతో హిందువులు నినదించగా, ప్రధాన రహదారులన్నీ కాషాయమయంగా మారాయి. హనుమాన్ జయంతిని పురస్కరించుకొని పులివెందుల నియోజకవర్గ పరిధిలో వేర్వేరు ప్రాంతాల నుండి తరలివచ్చిన హిందూ సోదరుల ఆధ్వర్యంలో నూతన ఆర్టీసీ బస్టాండ్ వద్ద గల ఆంజనేయ స్వామి ఆలయం వద్ద నుండి పులివెందులలోని ప్రధాన రహదారుల గుండా జైశ్రీరామ్ జై హనుమాన్ నినాదాలతో, ఆంజనేయుడు వేషధారణలో భక్తి పాటలతో హిందుత్వాన్ని ప్రతిబింబించేలా కార్యక్రమాలు కొనసాగాయి. ఈ కార్యక్రమంలో వరప్రసాద్, హాల్ గంగాధర్ రెడ్డి, కిషోర్, రవి, చంద్రమౌళి, హరి, వాసు, శీను మరియు ఇతర హిందూ ఐక్యవేదిక సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## కామనూరులో గోశాలను సందర్శించిన ఎమ్మెల్యే వరద



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** హనుమాన్ జయంతిని పురస్క రించుకుని గురువారం మండలంలోని కామనూరు శ్రీ ప్రసన్న మాధవ వేణు గోపాల స్వామి గోశాలను ఎమ్మెల్యే నం ద్యాల వరదరాజుల రెడ్డి సందర్శించారు. హనుమాన్ జన్మదినోత్సవం సందర్భంగా కామనూరు శ్రీ ప్రసన్న మాధవ వేణు గోపాల స్వామి గోశాలను సందర్శించి పలు రకాల కూరగాయలను, ఆకు కూర లను గోవులకు ఎమ్మెల్యే తినిపించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు తెదేపా సీనియర్ నాయకుడు ఈ.వి. సుధాకర్ రెడ్డి, నల్లబోతుల నాగరాజు, టౌన్ బ్యాంక్ చైర్మన్ బొగ్గుల సుబ్బా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**హనుమంతుని మొక్కు చెల్లించుకున్న గోపవరం టిడిపి నాయకులు లక్ష్మణ్**

హనుమాన్ జయంతి సందర్భంగా గురువారం మండలంలోని గోపవరం గ్రామంలో వున్న హనుమంతుని ఆలయంలో గోపవరం గ్రామ టిడిపి నాయకులు లక్ష్మణ్ మొక్కు చెల్లించుకున్నారు. ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి 2024 సార్వత్రిక ఎన్నికలలో ఎమ్మెల్యే గా గెలిస్తే ఆంజనేయ స్వామి వారికి వెండి కవచం, పాదాలు, కిరీటం చేపిస్తానని మొక్కుకొని 2 కిలోల వెండితో స్వామి వారికి వెండి కవచం, పాదాలు, కిరీటం సమర్పించి మొక్కుబడి తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి, మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, గోపవరం గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇస్లాంపురం మసీదు వద్ద వైస్ చైర్మన్ ఖాజా నిరసన



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** అంజుమన్ అహలే ఇస్లాం కమిటీ ఎన్నికనుపారదర్శకంగా నిర్వహించలేదని గురువారం మున్సిపల్ వైస్ చైర్మన్ ఆయిల్ మిల్ ఖాజా స్థానిక ఇస్లాంపురం మసీదు వద్ద నిరసన చేపట్టారు. కాగా విషయం తెలుసుకున్న అంజుమన్ హాలే ఇస్లాం సర్వరస్ (ఎలక్షన్ బాడీ మెంబర్) అయిన లాయర్ జిలాన్ ఇస్లాంపురం మసీదు వద్ద వచ్చి వైస్ చైర్మన్ ఆయిల్ మిల్ ఖాజాతో చర్చించారు. దీనిపై అంజుమన్ అహ్లే ఇస్లాం ఎలక్షన్ బాడీ తక్షణమే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ ఎన్నికను పారదర్శకంగా నిర్వహిస్తామని అంజుమన్ అలే ఇస్లాం ఎలక్షన్ బాడీ మెంబర్ లాయర్ జీలాని తెలుపడంతో వైస్ చైర్మన్ ఆయిల్ మిల్ ఖాజా నిరసన కార్యక్రమాన్ని విరమించారు.

# రవీంద్ర స్కూల్ అధినేత చేతుల మీదుగా మెగాస్టార్ జన్మదిన వేడుకల పోస్టర్ ఆవిష్కరణ



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** పద్మవిభూషణ్ డాక్టర్ మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు వేడుకల సందర్భంగా పద్మ విభూషణ్ మెగాస్టార్ పవర్ స్టార్ ఫ్రెండ్స్ సేవా సమితి ఆధ్వర్యంలో గురువారం శ్రీ రవీంద్ర విద్యాసంస్థలు అధినేత పల్లెటి ప్రభాకర్ రెడ్డి చేతుల మీదుగా సేవా కార్యక్రమాల పోస్టర్ ఆవిష్కరించారు. పల్లేటి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ మెగాస్టార్ పుట్టినరోజు బ్రోచర్ తాను విడుదల చేయడం చాలా గొప్ప విషయమన్నారు. చిరంజీవి అభిమానులు సేవా కార్యక్రమంలో ఎప్పుడు ముందుంటారుని, అలాగే ఈ బ్రోచర్లో వారోత్సవాలు భాగంగా ఒక కార్యక్రమం తాను చేయ తలచుకున్నానని తెలిపారు. ఆ కార్యక్రమం ఆగస్టు 15 నుంచి మొదలుపెట్టే వారోత్సవాలు భాగంగా చెట్లు నాటే కార్యక్రమం నేను మా స్కూల్ పిల్లలు 100 మొక్కలు నాటుతామని వీళ్ళకి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు పట్టణ చిరంజీవి యువత అధ్యక్షుడు రామారావు, మధు చిరు రాయల్, ఖాదరవల్లి, చెన్నా రవి, సాగర్, అడ్వకేట్ రమేష్, చంద్రదర్, ఇమామ్ బాబురావు, రాజు, రాము, బియ్యం కేశవ, షేక్ నాయబ్, పాల్గొన్నారు.

## మైనర్ బాలిక పై అత్యాచారం- కేసు నమోదు

**వేముల, మేజర్‌న్యూస్:** వేముల మండలం లోని స్థానిక వి.కొత్తపల్లిలో మైనర్ బాలిక పై అత్యాచారం చేసిన సంఘటన గురువారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే వేముల మండలం లోని వి కొత్తపల్లి లోని ఎస్ సి కాలనీకి చెందిన శివ ప్రసాద్ అనే వ్యక్తి తన సమీప బంధువు అయినటువంటి మైనర్ బాలిక పై అత్యాచారం కి పాల్పడినట్లు మైనర్ బాలిక తల్లి సుధ పిర్యాదు మేరకు వేముల ఎస్.ఐ పి. ప్రవీణ్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. శివ ప్రసాద్ మైనర్ బాలిక పై అత్యాచారం చేయడంతో అతనిపై కేసు నమోదు చేసినట్లు వేముల ఎస్.ఐ పి. ప్రవీణ్ కుమార్ తెలిపారు.

## మానవత్వం చాటుకున్న టిడిపి మండల యువ నాయకులు కానాల మల్లికార్జున రెడ్డి



**బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్:** బ్రహ్మంగారిమఠం మండలం మల్లే పల్లి పంచాయతీ ఎద్దులాయపల్లి గ్రామానికి చెందినటువంటి పెగడ వెంకటేశ్వర్లు పుట్టుకతోనే అంగ వైకల్యం కలిగి ఉండడంతో పూర్తిగా నడవలేని పరిస్థితి తన తల్లి కూడా పూర్తిగా మంచానికి పరిమితం కావడంతో కుటుంబ పోషణ భారం అయింది, దాతలు ఎవరైనా తమను ఆదుకోవాలని సోషల్ మీడియా ద్వారా తెలియజేయడంతో, స్పందించిన టిడిపి మండల యువ నాయకులు కానాల మల్లికార్జున రెడ్డి, టిడిపి మండల అధ్యక్షులు చెన్నుపల్లె సుబ్బారెడ్డి ఆదేశాల మేరకు బాధితులకు 5000 రూపాయల ఆర్థిక సాయం, ఒక నెలకు సరిపడా నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది, ఈ సందర్భంగా తమను ఆర్థికంగా ఆదుకున్న బ్రహ్మంగారిమఠం మండల యువ నాయకులు కానాల మల్లికార్జున రెడ్డికి పెగడ వెంకటేశ్వర్లు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు, చెన్నుపల్లి జయరామిరెడ్డి, గుజ్జు రామాంజనేయులు, పుటాల శివ యాదవ్, తదితరులు పాల్గొనడం జరిగింది.

## బ్రహ్మంగారి సన్నిధిలో మెదక్ జిల్లా బ్రహ్మంగారి భక్తులు



**బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ :** జగద్గురు శ్రీ మద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్రస్వామి సన్నిధిలో మెదక్ జిల్లా బ్రహ్మంగారి భక్తులు స్థానిక పుర వీధుల్లో జై వీర బ్రహ్మ జై గోవిందామాంబా జై అంటూ బ్రహ్మంగారి నామ సంకీర్తనలతో భజనలు చేసుకుంటూ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లోని మెదక్ లో 75 సంవత్సరాల మునుపు నిర్మించిన శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి దేవస్థానం నిర్మించమని, దానిలో భాగంగా 75 వ బ్రహ్మంగారి ఉత్సవాలు నిర్వహించి, స్వామి వారిని దర్శించుకోవడానికి వచ్చామని వారు తెలిపారు.

# గండి అంజన్నకు పట్టువస్త్రాలు సమర్పించిన ఆర్యవైశ్యులు



**చక్రాయపేట, మేజర్‌న్యూస్:** చక్రాయపేట మండలంలోని గండిక్షేత్రంలో రామబాణంతో వెలసిన శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో శ్రీ వాసవి ఆర్యవైశ్య నిత్యాన్నదాన సత్రం ఆధ్వర్యంలో స్వామివారికి పట్టువస్త్రాలు, తోమాలలు సమర్పించామని శ్రీ వాసవి ఆర్యవైశ్య నిత్యాన్నదాన సత్రం అధ్యక్షుడు పచ్చిపులుసు మురళీకిషోర్ తెలిపారు. వేంపల్లె నూట ఇబ్బంద్రు నగర ఆర్యవైశ్యులు మరియు ఆర్యవైశ్య నిత్యాన్నదాన సత్రం కార్యవర్గ సభ్యులు సంప్రదాయ వస్త్రధారణతో మంగళవాయిద్యాలతో ఊరేగింపుగా వెళ్లి స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించామన్నారు. అన్నదాన సత్రంలోని శ్రీ ఆంజనేయ స్వామి పట్టువస్త్రాలతో అలంకరించి ఆర్యవైశ్య మహిళలు ఆకుపూజ, కుంకుమార్చన, హనుమాన్ చాలీసా పారాయణంతో పాటు తదితర పూజలు నిర్వహించామన్నారు. హనుమజ్జయంతి రోజున శాశ్వత నిత్యాన్నదాన పథకానికి విరాళాలు ఇచ్చిన దాతలను సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ అన్నదానం, అనేది రెండు పదాలతో రూపొందించబడింది,అన్నం అంటే ఆహారం,దానం అంటే ఇవ్వడం లేదా దానం చేయడమని తెలిపారు. అన్నదానాన్ని వివిధ రకాల దానంలో మహాదానం అంటారు.ప్రతి జీవికి ప్రశాంతమైన జీవితాన్ని గడపడానికి కొన్ని ప్రాథమిక అంశాలు అవసరమన్నారు. బట్టలు,ఆశ్రయం వంటి అంశాలు జీవన నాణ్యతను ప్రభావితం చేస్తున్నప్పటికీ, ఆహారం లేకపోతే జీవితమే లేదన్నారు.అందుకే అన్నం పరబ్రహ్మ స్వరూపం అంటారని,అన్నం లేదా ఆహారం లేకపోతే ఏ ప్రాణి జీవించలేదన్నారు.ఈ కార్యక్రమంలో దాతలు,వేంపల్లె నూట ఇబ్బంద్రు నగర ఆర్యవైశ్యులు,అన్నదాన సత్రం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పోరుమామిళ్లలో విజయవంతంగా శోభాయాత్ర



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్:** పోరుమామిళ్ల పట్టణంలో గురువారం శ్రీ హనుమత్ జయంతి సందర్భంగా మల్ల కత్తవ వద్ద వెలసిన శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానం కమిటీ వారి ఆధ్వర్యంలో కాషాయ జెండాలు, టోపీలతో బైక్ ర్యాలీ నిర్వహించారు. మహిళలు తలపాగాలు ధరించి, బైకులు నడపడం, శ్రీ అచలానంద ఆశ్రమ పీఠాధిపతి శ్రీ శ్రీ విరజానంద స్వాముల స్వయంగా బైక్ ర్యాలీలో పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ర్యాలీ అనంతరం దేవాలయంలో శ్రీ విరజానంద స్వామి ఆధ్యాత్మిక, సామాజిక విషయాలను భక్తులకు వివరించారు.. హిందుత్వ కార్యక్రమాలకు కేంద్రంగా నిలిచిన శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానం అభివృద్ధికి పట్టణములోని అన్ని వీధులకు సంబంధించిన ప్రజలు సహాయ సహకారాలు అందించి ,ఈ దేవాలయాన్ని శక్తి కేంద్రంగా మార్చాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ విశ్వహిందూ పరిషత్, ఎస్ ఎస్ ఎఫ్, జనహిత, బిజెపి, జనసేన, టిడిపి, వైయస్సార్సీపి కార్యకర్తలు, అభిమానులు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

**కలసపాడు, మేజర్‌న్యూస్:** మండలంలోని కలసపాడు పెండ్లిమర్రి కొండపేట రామాపురం తదితర గ్రామాలలో హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈసందర్భంగా ప్రత్యేక పూజలు జరిపారు పూజారి వారణాసి రమణయ్య సుబ్బారావు వచ్చినటువంటి భక్తులకు పూజ కార్యక్రమం తీర్థ ప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో మండలంలోని ప్రజలందరూ పాల్గొన్నారు



# ఇంటి వద్దకే రేషన్ సరుకుల పంపిణీ కార్యక్రమాన్ని మంగళం పాడిన కూటమి ప్రభుత్వం

### ఇకపై రేషన్ షాపుల్లోనే సరుకులు
### ఎమ్మెల్సీ డిసి గోవింద్ రెడ్డి



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్:** ప్రజలిచ్చిన అధికారం అయితే కూటమి ప్రభుత్వం బాధ్యతాయుతంగా వ్యవహరించేది. అందుకు భిన్నంగా అధికారంలోకి వచ్చిన కూటమి పాలకులు ప్రజలకు కష్టాలు, కన్నీళ్లు తెప్పిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి అన్ని రాష్ట్ర ప్రభుత్వాల ప్రశంసలు అందుకున్న పారదర్శకమైన మోడల్ కాన్సెప్ట్ ఇంటి వద్దకే రేషన్ సరుకుల పంపిణీ వ్యవస్థకు గత ప్రభుత్వంలో అప్పటి సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి శ్రీకారం చుట్టారు. అయితే ఆ పరిపాలన చెరిపేస్తూ, వీధివీధికి నాలుగేళ్లుగా విశిష్ట సేవలు అందించిన రేషన్ సరుకుల పంపిణీ వాహనాలు ఆగిపోనున్నాయి. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో పేదలకు ఇంటి వద్దకే నిత్యావసరాలను అందించాలని ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన ఎండీయూ వాహనాలకు కూటమి సర్కార్ మంగళం పాడింది. జూన్ 1వ తేదీ నుంచి రేషన్ షాపుల్లోనే బియ్యం ఇతర నిత్యావసరాలను ఇవ్వాలని మంత్రుల సబ్ కమిటీ నిర్ణయించింది. ప్రభుత్వ నిర్ణయంతో ఇకపై ప్రజలే రేషన్ షాపులను వెతుక్కుంటూ కిలో మీటర్ల దూరం వెళ్లక తప్పని పరిస్థితి నెలకొంది. రేషన్ కోసం షాపుల ముందు పడిగాపులు కాయాల్సిందే. ఇప్పటికే వలంటీర్లను తీసివేయడంతో పౌర సేవల కోసం ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ తిరుగుతున్న ప్రజలు ఎండియు వాహనాల రద్దుతో మళ్లీ పాత విధానంలో రేషన్ షాపు డీలర్ల ముందు నిలబడక తప్పదన్నారు. వృద్ధులు, దివ్యాంగులు, పేదల రేషన్ కష్టాలు తీర్చేందుకు ఇంటి వద్దకే చేర్చాలనే గొప్ప సంకల్పానికి గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఎండీయూ వాహనాలతో నిరుద్యోగులకు ఉపాధి కల్పించింది. అయితే కూటమి ప్రభుత్వం ఈ విధానాన్ని రద్దు చేస్తూ తీసుకున్న నిర్ణయంతో రాష్ట్రంలో లక్షలాది కుటుంబాలకు రేషన్ కష్టాలు మొదలయ్యాయి. ఎండీయూ వాహనాల ద్వారా జీవనోపాధి పొందుతున్న నిరుద్యోగులు రోడ్డున పడనున్నారు. ఈ క్రమంలో ఎండీయూ వాహనాలను రద్దు చేయడం తో ఆపరేటర్లు, హెల్పర్లు రోడ్డున పడాల్సి వస్తోంది. తాము అధికారంలోకి వస్తే 20 లక్షల ఉద్యోగాలిస్తామని ప్రచారం చేసిన కూటమి పాలకులు ఇప్పుడు గత ప్రభుత్వం నిరుద్యోగులకు ఉపాధి, ప్రజలకు సేవలు అందించేందుకు ఏర్పాటు చేసిన వలంటీర్ల వ్యవస్థ, తాజాగా ఎండీయూ వ్యవస్థను రద్దు చేసి వారిని నిరుద్యోగులుగా మార్చేసింది. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో వారి భవిష్యత్ ఆగమ్యగోచరమైంది. వాస్తవంగా ప్రభుత్వంతో చేసుకున్న అగ్రిమెంట్ గడువు 2027 జనవరి వరకు ఉంది. కానీ ఉన్న ఫలంగా వాహనాలను ఆపేయడంతో వారి పరిస్థితి దయనీయంగా మారుస్తుందని వారంతా ఆందోళన చెందుతున్నట్లు ఎమ్మెల్సీ తెలిపారు.

## మోడల్ డీఎస్సీ పరీక్షను జయప్రదం చేయండి

### డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరణాలశివకుమార్



**కమలాపురం, మేజర్‌న్యూస్ :** డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఈనెల 28న జరిగే మోడల్ డీఎస్సీ జయ ప్రదం చేయాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరణాల శివకుమార్ తెలిపారు. గురువారం కమలాపురం నందు విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోడల్ డీఎస్సీ పరీక్ష నిర్వహిస్తున్నామన్నారు. పరీక్ష ఎస్జీటీ అభ్యర్థులకు మాత్రమే నని అన్నారు. ముఖ్యంగా డివైఎఫ్ఐ పోరాట ఫలితంగా రాష్ట్రంలో డీఎస్సీ నోటిఫికేషన్ సాధించడం జరిగిందని తెలిపారు. ఈ క్రమంలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో మోడల్ డీఎస్సీ నిర్వహిస్తున్నామనిఅన్నారు. మోడల్ డీఎస్సీ పేపర్ ను ప్రముఖ విద్యావేత్త మాజీ ఎమ్మెల్సీ లక్ష్మణ రావు చేత తయారుచేయబడుతుందని అన్నారు. రాబోవు డీఎస్సీ పరీక్షకు ఈ మోడల్ పరీక్ష ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఎస్జీటీ అభ్యర్థులకు మాత్రమే పరీక్ష నిర్వహిస్తున్నామని అభ్యర్థులు గమనించాలని తెలిపారు. జిల్లా ఎంట్రీ ఫీజు 50 రూపాయలు అన్నారు. జిల్లా లోని అభ్యర్థులు డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించే మోడల్ డీఎస్సీ పరీక్ష ను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. సంప్రదించాల్సిన నెంబరు 9912758515 నెంబర్లకు ఫోన్ చేసి పేర్లు నమోదు చేసుకోవాలని అన్నారు. అలాగే కడప లో వెంకటసాయి కోచింగ్ సెంటర్లో, యూటిఎఫ్ భవన్ నందు కూడా పేర్లు నమోదు చేసుకోవచ్చని పరీక్షా కేంద్రం కూడా అక్కడే ఉంటుందన్నారు. సమావేశంలో కృష్ణా రెడ్డి పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం



**చాపాడు, మేజర్‌న్యూస్:** ప్రొద్దుటూరు - మైదుకూరు జాతీయ రహదారిలో పల్లవోలు కాశీనాయనా ఆశ్రమం దగ్గర గురువారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం చెందారు. మండలంలోని రాజువారిపేట యస్సి కాలనీకి చెందిన కొత్తపల్లి ప్రభుకుమార్ (41) ప్రొద్దుటూరు నుండి చాపాడుకు స్కూటర్ లొ వస్తుండగా కాశీనాయన ఆశ్రమం దగ్గరకు రాగానే స్కూటర్ అదుపుతప్పి కరెంటు స్థంభానికి ఢీ కొనడంతొ ప్రభు కుమార్ అక్కడి కక్కడ మృతి చెందినట్లు చాపాడు పోలీసులు తెలిపారు. చాపాడు ఎస్ఐ చిన్నపెద్దయ్య కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నారు.

## స్కానింగ్ సెంటర్లో లింగ నిర్ధారణ చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవు..!

### ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వి.మల్లేష్



బద్వేల్, మేజర్‌న్యూస్ : పట్టణంలోనిస్కానింగ్ సెంటర్లో లింగ నిర్ధారణ చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవు అని ఉప జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వి మల్లేష్ తెలిపారు. బద్వేల్ నందు సబ్ డిస్టిక్ లెవెల్ అడ్వైజరీ కమిటీ గురువారం స్థానిక ఎన్జీవో హోము నందు సమావేశంనిర్వహించడమైనది, ఈ సమావేశంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తొట్టిగారిపల్లె పట్ట ణ ఆరోగ్య కేంద్రం సురేంద్ర నగర్ కోటవీధి గాంధీ నగర్, మరియు స్త్రీ వ్యాధి నిపుణులు మరియు, చిన్నపిల్ల వ్యాధుల నిపుణులు, రేడియాలజిస్టు స్వచ్ఛంద సంస్థ సభ్యులు వారిని సమావేశపరచి పి.సి.పి ఎన్ 1994 చట్టం పైన డిప్యూటీ జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వి మల్లేష్ అవగాహన కల్పించడమైనది,ప్రైవేట్ మరియు గవర్నమెంట్ ఆసుపత్రుల్లో స్కానింగ్ సెంటర్ నందు లింగ నిర్ధారణ జరిగినట్లయితే కఠినమైన చర్యలు తీసుకొనబడునని పేర్కొన్నమైనది,అనంతరం స్కానింగ్ సెంటర్ ఇంస్పెక్షన్ చేయడామైంది ఈ కార్యక్రమంలో డాక్టర్ జె.వినయ్ కుమార్, డాక్టర్ శ్రీనివాసులు,డాక్టర్ శరత్చంద్ర, డాక్టర్ సౌమ్య, డాక్టర్ మహేశ్వర్ రెడ్డి హెల్త్ ఎడ్యుకేటర్ బి వెంగయ్య, స్వచ్ఛంద సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

## వేణుగోపాల్ రెడ్డి పార్థివ దేహానికి నివాళు లర్పించిన మాజీ ఎమ్మెల్యే విజయమ్మ



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల మండలం రాజా సాహెబ్ పేట గ్రామానికి చెందిన కీ"శే"పాలకొలను బాలిరెడ్డి (బద్వేల్ మాజీ సమితి ప్రెసిడెంట్) కుమారుడు పాలకొలను వేణుగోపాల్ రెడ్డి (బద్వేల్ మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్) బుధవారం తెల్లవారుజామున చనిపోవడం జరిగింది. మరణ వార్త విషయం తెలుసుకున్న బద్వేల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే వేణుగోపాల్ రెడ్డి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించి అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది.

# కలసపాడులో మూడవ మండల మహాసభను జయప్రదం చేయండి

**కలసపాడు, మేజర్‌న్యూస్:** ఈనెల 27 సిపిఐ కలసపాడు మండల మహాసభ విజయ వంతం కోసం కరపత్రాలు పంపిణీ చేసిన సిపిఐ నాయకులు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్ , సీపీఐ ఏరియా సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్,సిపిఐ మండల కార్యదర్శి గుడిమే సునీల్ కుమార్ మాట్లాడుతూ,ఈనెల 27 వ తేదీ మంగళవారం సిపిఐ మూడవ మండల మహాసభ ను జయప్రదం చేయాలని, సిపిఐ ఏరియా సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్ , సిపిఐ మండల కార్యదర్శి గుడిమే సునీల్ లో కలసపాడు మండలంలోని రామాపురం నుండి శంఖవరం వరకు అన్ని గ్రామాలలో కరపత్రాలు విడుదల చేసి కార్యకర్తలు పార్టీ సభ్యులు అభిమానులు శ్రేయోభిలాషులు సంసిద్ధం కావాలని వారు కోరారు ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ కలసపాడు మండలం జిల్లాకు చివరి బార్డర్ లో ఉండడం వలన అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంటుందని, కూటమి ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలు సూపర్ సిక్స్ పథకాలను వెంటనే అమలు చేయాలని పేదవాడికి గూడు కోసం మూడు సెంట్లు జాగా, కుటుంబ జీవనం కోసం రెండు ఎకరాల బంజరు భూమి, వృద్ధాప్య, వితంతు, వికలాంగుల కొరకు క్రొత్తగా పింఛన్లు ఇస్తామని, ఎంక్వయిరీ పేరుతో పాత పింఛన్లు తొలగించవద్దని,, ఇంటి నిర్మాణం కొరకు ఐదు లక్షల కేటాయిస్తామని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కాలయాపన చేయవద్దని,, ఉచిత గ్యాస్ సిలిండర్లకు అమౌంట్ ను అకౌంట్లో జమ చేయాలని, ఎప్పుడు ఎప్పుడు అన్ని విద్యార్థులు ఎదురుచూస్తున్న అమ్మఒడి పథకాన్ని మహిళలకు అందించాలని, రైతులకు భరోసా కల్పించడంలో, సన్న కారు రైతుల కోసం డ్రిప్పు లు నూతన



బోర్లు వేయించి రైతులను ఆదుకోవాలని, కలసపాడు మండల ప్రజల చిరకాల కోరిక, ఆకాంక్ష, రాచెరువు ను మినీ ప్రాజెక్టుగా చేయాలని పలు సమస్యల పైన ఈనెల 27వ తేదీ మండల సమావేశంలో జిల్లా నాయకత్వం చర్చించుకుని భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణ రూపంలో ప్రజా సమస్యల కోసం అనునిత్యం పోరాటం చేస్తామని దానికి ప్రజలందరూ సంఘీభావం తెలియజేసి చేయూత అందించి ముందుకు నడిపించాలని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు భాష,, రమణారెడ్డి, చిన్నప్ప, రాయప్ప, నారాయణ, షరీఫ్, హరి, సందం భాషా, రాముడు, ఆదిలక్ష్మి, శ్రీను, పార్టీ సభ్యులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది

## మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే పుత్తా చైతన్య రెడ్డి

**కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్:** ఎన్టీఆర్ సుజల స్రవంతి కింద చింతకొమ్మదిన్నె మండలం ఆజాద్ నగర్ లో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్ ను కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి ప్రారంభించారు. గురువారం స్థానిక టీడీపీ నేతలతో కలిసి వాటర్ ప్లాంట్ ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో అన్ని మౌలిక వసతులు కల్పించేందుకు కృత నిశ్చయంతో ఉందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చొరవ తీసుకొని గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రజలకు మంచినీరు, రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్ వంటి వసతులు కల్పించేందుకు నియోజకవర్గస్థాయిలో ప్రత్యేక ప్రణాళిక రూపొందించి అమలు చేస్తామని ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి తెలిపారు. కాగా, అంతకుముందు చింతకొమ్మదిన్నె గ్రామ సచివాలయం లో ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు మిషన్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే చైతన్య రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మహిళా ఆర్థిక స్వావలంబనకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి వివరించారు.



# వైభవంగా హనుమజ్జయంతి వేడుకలు

### అభయాంజనేయ స్వామి సేవలో భక్తులు

### బండలాగుడు పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి



**వల్లూరు, మేజర్‌న్యూస్:** హనుమజ్జయంతి వేడుకల్లో భాగంగా గోటూరులో వెలిసి ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి తిరుణాల మహొత్సవం గురువారం ఎంతో వైభవంగా సాగింది స్వామి వారి పూజా కార్యక్రమంలో కమలాపురం ఎమ్మెల్యేపుత్తాకృష్ణ చైతన్య రెడ్డి పాల్గొన్నారు ఆలయ అర్చకులు బాల వీరారెడ్డి ఎమ్మెల్యేలకు సాదర స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరంఆరు పళ్ళ విభాగం వృషభరాజముల బండలాగుడు పోటీలను ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించారు స్వామివారికి ఉదయం నుండి అభిషేకాలు పూజలు కోలాటం ప్రదర్శనతో హనుమజ్జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి ఇక్కడకు వచ్చిన భక్తులకు ఉదయం అల్పాహారం మధ్యాహ్నం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

బండలాగుడు పోటీల్లో గెలుపొందిన వృషభరాజముల యజమానులకు దాతల సహాయంతో నగదు బహుమతులు అందజేశారు, వల్లూరు మండల టిడిపి అధ్యక్షుడు లేబా క నాగేశ్వర్ రెడ్డి, ఎర్రమాచు రామ సుబ్బారెడ్డి, చల్లా సునీల్ కుమార్ రెడ్డి, పుత్తా ఈశ్వర్ రెడ్డి, వేటూరి రామచంద్రారెడ్డి, చెన్నకేశవరెడ్డి, మామిళ్ళ చెన్నారెడ్డి, డివి సుబ్బారాయుడు తదితరులు పాల్గొన్నారు..